ప్రజాశక్తి
శుక్రవారం 12 జనవరి 2024 8 పేజీలు





గుంటూరు పల్నాడు



నరసరావుపేట రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ



గుంటూరు శిబిరంలో సంఘీభావం తెలుపుతున్న వామపక్ష పార్టీల నాయకులు

మీ పోరాటానికి మా పూర్తి అండ..

- విజయం సాధించే వరకూ పోరాడండి..
- అంగన్వాడీల సమ్మెకు వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల సంఘీభావం
- ఎస్మాకు వ్యతిరేకంగా నరసరావుపేటలో రౌండ్ టేబుల్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా, గుంటూరు

స్కీం వర్కర్లు, కార్మికులు, చిరు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీనిచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి ఆ హామీలను విస్మరించి మోసం చేయడమే కాకుండా యువతకు ఉద్యోగ నోటిఫికేషన్లు కూడా ఇవ్వకుండా దగా చేశారని, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు విమర్శించారు. గుంటూరు సమ్మె శిబిరాన్ని వామపక్ష పార్టీల నాయకులు సందర్శించి సంఘీభావం తెలపగా... రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై ప్రయోగించిన ఎస్మా చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో అఖిలపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షత వహించారు.

సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ నెల రోజులుగా పోరాటం చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం ఎస్మా చట్టం అమలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. సమ్మెను అణచివేసేందుకు ప్రభుత్వం కలెక్టర్ల ద్వారా నోటీసులు ఇప్పించిందని, తర్వాత ఎస్మా ప్రయోగించిందని, తాజాగా షోకాజు నోటీసులు అంటించి అంగన్వాడీలను భయభ్రాంతులకు గురిచేస్తోందని మండిపడ్డారు. సమ్మె విచ్ఛిన్నం చేయడం పట్ల ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారం పట్ల దృష్టి సారించకపోవడం సిగ్గుచేటన్నారు. అనేకమంది ప్రముఖ న్యాయవాదులు సంఘీభావం తెలిపి ఎస్మా చట్టం అంగన్వాడీలకు వర్తించదని ధైర్యంగా పోరాటం చేయాలని సూచిస్తున్నారన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి రాష్ట్రవ్యాప్తంగా 186 మందిని విధుల నుంచి తొలగించారని, ఆఖరికి బకాయి ఉన్న వేతనాలు చెల్లిస్తామని సమ్మె విరమించాలని హెచ్చరించడంతో సమ్మె విరమించారని చెప్పారు. ఇసుక, మద్యం, ప్రజలపై వేసిన పన్నుల ద్వారా వచ్చే డబ్బులన్నీ ఏమవుతున్నాయని ప్రశ్నించారు.

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ వాగ్దానాలు గురించి పరిశీలించి చర్చించాల్సి ఉండగా ప్రభుత్వం అటువంటిదేమీ చేయకుండా నిర్బంధాలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక అవినీతి అక్రమాలు, మద్యం మాఫియా, గుట్కా గంజాయి రాజ్యమేలుతున్నాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ శ్రామిక వర్గాలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అంగన్వాడీలకు సిఐటియు, ఎఐటియుసి అండగా ఉండి పోరాటాలు చేయడం అభినందనీయమన్నారు.

శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ అధికారంలోకి రావడం కోసం ఇష్టారీతిగా హామీలు ఇచ్చి అమలు చేయదగిన హామీలను కూడా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి బొత్స సత్యనారాయణ సమస్యలు పరిష్కరిస్తామని చెబుతూనే ప్రధాన సమస్యలను విస్మరించడం సరికాదన్నారు. చర్చల పేరిట యూనియన్ నాయకులను భయపెడుతున్నారని, ఎన్ని నిర్బంధాలైనానా తట్టుకొని అంగన్వాడీలు ▶ 2లో

నోటీసులతో కుప్పకూలిన అంగన్వాడీ



ప్రజాశక్తి-తాడేపల్లి

ఒకపక్క ఎసిడిపిఒ ఒత్తిడి, మరోపక్క సూపర్‌వైజర్ల బెదిరింపులు దీనికి తోడు గురువారం వెంటనే విధులకు హాజరుకావాలని నోటీసుల నేపథ్యంలో పట్టణంలోని కెఎల్‌రావు కాలనీ హోసన్న మందిరం వద్ద గల అంగన్‌వాడీ కేంద్రంలో పని చేస్తున్న సీతానగరానికికు చెందిన కమలకుమారి కుప్పకూలి కింద పడిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఐసిడిఎస్‌లో కొంతమంది విధులకు హాజరుకాకపోతే జైలుకు పోతారని, ఉద్యోగాల నుంచి తొలగిస్తారని వివిధ రకాల బెదిరింపుల వల్ల కమలకుమారి అనారోగ్యానికి గురయ్యారు. అధికారులు ఇప్పటికైనా అంగన్‌వాడీలు కోరుతున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం, బెదిరింపులు, నోటీసులతో అంగన్‌వాడీలను భయపెట్టడం సరైనది కాదని నాయకులు అన్నారు.

పే(పీ)ట ముడి

- నరసరావుపేటపై తేలని పంచాయతీ
- శ్రీకృష్ణదేవరాయులుకు నలుగురు ఎమ్మెల్యేల మద్దతు
- బిసి అభ్యర్థి ఎంపికపై పునరాలోచన



ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లా నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి మార్పుపై ప్రతిష్టంభన ఏర్పడింది. సిట్టింగ్ ఎంపి లావు కృష్ణదేవరాయులును గుంటూరులో పోటీ చేయాలని పార్టీ అధినాయకత్వం కోరగా అందుకు ఆయన నిరాకరించిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో నర్సరావుపేటకు నాగార్జున యాదవ్‌ను ఎంపిక చేసినట్టు సోషల్ మీడియాలో ప్రచారమైంది. దీంతో పల్నాడు జిల్లాకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు తాడేపల్లిలోని సిఎం నివాసానికి వెళ్లారు. శ్రీకృష్ణదేవరాయులును కొనసాగించాలని మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, గురజాల ఎమ్మెల్యే కాసుమహేష్‌రెడ్డి, నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొత్త వారికి అవకాశం ఇవ్వడం కంటే ప్రజలతో మంచి సంబంధాలున్న శ్రీకృష్ణదేవరాయలను కొనసాగించడం మేలని సూచించారు. కేంద్రం నుంచి ఎన్నో ప్రాజెక్టులు మంజూరు చేయించారని వీటిని పూర్తి చేయాలంటే కృష్ణదేవరాయులు కొనసాగడం మంచిందని వారు పార్టీ అగ్రనాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. కృష్ణదేవరాయులకు అనుకూలంగా పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కూడా మద్దతు పలికినట్టు తెలిసింది. వినుకొండ, సత్తెనపల్లి మినహా మిగతా ఎమ్మెల్యేలంతా మద్దతు పలకడంతో అధిష్టానం నర్సరావుపేట లోక్‌సభ స్థానంపై పునరాలోచనలో పడినట్టు తెలిసింది. దీంతో బిసి నేత నాగార్జున యాదవ్ పేరు ప్రకటించాలని తొలుత ఆలోచించిన వైసిపి అగ్రనాయకత్వం పునరాలోచనలో పడింది.

నర్సరావుపేటలో శ్రీకృష్ణదేవరాయలకు కొనసాగిస్తే గుంటూరు లోక్‌సభకు బిసి లేదా కాపులకు అవకాశం ఇవ్వాలని యోచిస్తున్నారు. ఒకవేళ కృష్ణదేవరాయులును మార్చాలని నిర్ణయిస్తే ఒక బలమైన బిసి, ఆర్యవైశ్య సామాజిక తరగతుల వారిని ఎంపిక చేయాలని యోచిస్తున్నారు. గురజాల, నరసరావుపేట, ▶ 2లో



మాట్లాడుతున్న కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ఎయిమ్స్‌కు నీటి సరఫరా పైపులైపు పనులు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

మంగళగిరి ఎయిమ్స్‌కు నీటి సరఫరాకు అవసరమైన పైపులైన్ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. ఎయిమ్స్‌కు నీటి సరఫరాకు పైపులైన్ పనుల పురోగతిపై కలెక్టర్ ఛాంబర్‌లో రోడ్లు, భవనాలు, పబ్లిక్ హెల్త్, అటవీ శాఖాధికారులతో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి గురువారం సమీక్షించారు. వడ్డేశ్వరం జంక్షన్ నుండి ఎయిమ్స్ తూర్పు గేటు వరకు పైప్‌లైన్ వేయటానికి అటవీ శాఖ క్లియరెన్స్‌కు చెల్లించాల్సిన ▶ 2లో

మూడు రైలు సర్వీసుల పొడిగింపు

నేడు ప్రారంభించనున్నకేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి 2 లో

నేడు 'మోడీ, షా హటావో - దేశ్ బచావో' భారీ సభ

హాజరుకానున్న ప్రముఖ నేతలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

'మోడీ, షా హటావో – దేశ్ బచావో' నినాదంతో గురువారం ఉదయం 10 గంటలకు భారీ సభ నిర్వహించనున్నట్లు భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక ఎపి కమిటీ కన్వీనర్లు వడ్డే శోభనాద్రీశ్వరరావు, కె.విజయరావు ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ సిద్ధార్థ ఆడిటోరియంలో జరిగే ఈ సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, సిపిఐ జాతీయ నాయకులు అజీజ్ పాషా, కాంగ్రెస్ జాతీయ నాయకులు జెడి.శీలం, సిఐటియు జాతీయ అధ్యక్షులు డాక్టర్ హేమలత, ఎఐటియుసి జాతీయ నాయకులు వహీదా నిజాం, ఎస్‌కెఎం జాతీయ నాయకులు రాకేష్ తికాయత్, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు, హీరో ఆర్.నారాయణ మూర్తి, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజతోపాటు పలువురు రాజకీయ, కార్మిక, రైతు, మహిళ, యువజన, విద్యార్థి, ఉద్యోగ, ఉపాధ్యాయ, సామాజిక సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. కలిసి వచ్చే శక్తులు, సంస్థలు, పార్టీలు, సంఘాలు, మేధావులతో నిర్వహించే ఈ సభను విజయవంతం చేయాలని శోభనాద్రీశ్వరరావు, విజయరావు కోరారు. భారత రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ, దేశ సంపదను లూటీ చేసి అదానీ, అంబానీలకు కట్టబెడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపి, దాని మద్దతుదారులను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని వారు పిలుపునిచ్చారు.



ప్రజాశక్తి-తాడేపల్లి

'మోడీ, షా హఠావో - దేశ్ బచావో' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు కోరారు. భారత రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కార్మికులు, యువకులు తరలిరావాలని తాడేపల్లిలోని కొత్తూరులో ప్రచారం చేశారు.

మూడు రైలు సర్వీసుల పొడిగింపు

నేడు ప్రారంభించనున్నకేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

దక్షిణ మధ్య రైల్వే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మీదుగా వెళ్లే పలు రైళ్లను పొడిగించింది. వీటిని గుంటూరు రైల్వేస్టేషన్‌లో శుక్రవారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. డివిజనల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ గురువారం ఈ విషయం మీడియాకు తెలిపారు. రైలు నం. 02701 గుంటూరు - విజయవాడ, రైలు నెం. 07225 నర్సాపూర్ - విజయవాడ ఎక్స్‌ప్రెస్, రైలు నెం. 07295 రేణిగుంట - కడప స్పెషల్ ఉన్నాయి. గుంటూరు వరకు పొడిగించిన రైలు విశాఖపట్నం - విజయవాడ - విశాఖ పట్నం ఉదయ్ ఎక్స్‌ప్రెస్, నర్సాపూర్ వరకు పొడిగించిన రైలు విజయవాడ - హుబ్బల్లి - విజయవాడ అమరావతి ఎక్స్‌ప్రెస్, రేణిగుంట వరకు పొడిగించబడిన రైలు నంద్యాల - కడప - నంద్యాల ప్రత్యేక రైలుగా నడపనున్నారు.

రూ. 3.98 లక్షల నిషేదిత సిగరెట్లు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి : పల్నాడు జిల్లా వినుకొండలో రూ.3.98 లక్షల నిషేదిత సిగరెట్స్ విజిలెన్సు అధికారులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. వినుకొండలోని మూడు కిరాణా జనరల్ స్టోర్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. నిషేధిత, పన్ను చెల్లించని సిగరెట్లు అమ్ముచున్నట్టు గుర్తించి 3 దుకాణాలపై కేసులునమోదు చేశారు. గుంటూరుకు చెందిన సూరా వెంకట్ వీటిని సరఫరా చేసినట్టు గుర్తించి ఆయనపై కేసు నమోదు చేశారు. తనిఖీల్లో విజిలెన్స్ ఎన్ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులురెడ్డి, స్థానిక పోలీసు అధికారులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

ప్రజాశక్తి - అచ్చంపేట : ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రికెట్ ఆటలో యువకుల ఉత్సాహంగా పోటీపడుతున్నారు. గురువారం జరిగిన పోటీల్లో మొదటి మ్యాచ్ సర్పంచ్ వీరబాబు టాస్ వేసి ప్రారంభించారు. కస్తాల - తడువాయి మధ్య మ్యాచ్‌లో కస్తల టీమ్ విజయం సాధించింది. అచ్చంపేట-చిగురుపాడు మధ్య మ్యాచ్‌ను జెడ్‌పిటిసి టి.విజయప్రతాప్‌రెడ్డి ప్రారంభించగా అచ్చంపేట జట్టు గెలుపొందింది. అనంతరం కొండూరు - తాళ్లచెరువు జట్లు తలపడగా తాళ్లచెరువు జట్టు విజేతగా నిలిచింది. మాదిపాడు - కోనూరు మ్యాచ్‌లో కోనూరు జట్టు విజయం సాధించినట్లు అచ్చంపేట పిఇటి సుజాత తెలిపారు.

విధుల్లోకి మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - మాచర్ల : మున్సిపల్ పారిశుధ్య కార్మికుల సమ్మె బుధవారం ముగియటంతో గురువారం నుండి విధుల్లో చేరారు. యూనియన్ నాయకులతో మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ఇవి రమణబాబు చర్చల అనంతరం కార్మికులు పనులకు హాజరయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతినెలా 1వ తేదిన జీతాలు, పిఎఫ్, ఇఎస్ఐ తదితర చెల్లింపులు చేస్తున్నట్లు చెప్పారు. చర్చల్లో సిఐటియు నాయకులు బి.మహేష్, జెఎసి కన్వీనర్ పి.అబ్రహంలింకన్, కె.రమణ, అనసూయ, బి.చిన్నమ్మాయి, లక్ష్మీదేవి, డి.రమణ, ఇస్సాకు, ఆంజమ్మ పాల్గొన్నారు.

వైసిపిలో బీసీలకు గౌరవం లేదు : టిడిపి



ప్రజాశక్తి - చిలకలూరిపేట : వైసిపిలో బీసీ నాయకులకు గౌరవం లేదని టిడిపి రాష్ట్ర నాయకులు బి.సుబ్బారావు విమర్శించారు. ఈ మేరకు స్థానిక పండరిపురంలోని టిడిపి కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి ముందు బానిసలుగా ఆ పార్టీలో పని చేయాల్సి వచ్చిందని బీసీలు వాపోతున్నారన్నారు. డాక్టర్ సంజీవ్ లాగానే మరికొద్ది రోజుల్లో చాలా మంది బీసీ నేతలు ఆ పార్టీని వీడుతారని చెప్పారు. బీసీ యువతకు సరైన విద్యా, ప్రోత్సాహకాలు అందకపోగా అరాచకం కొనసాగుతోందని అన్నారు. బీసీ యువతకు ఉద్యోగాలు, సంక్షేమ బోర్డు నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మీ పోరాటానికి మా పూర్తి అండ..



నరసరావుపేట రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్, డాక్టర్ చదలవాడ అరవిందబాబు, డి.శివకుమారి, కె.రాంబాబు,అద్రుఫ్



గుంటూరు సమ్మె శిబిరంలో అంగన్వాడీలు

(మొదటి పేజీ తరువాయి)

అంకుటితో దీక్షతో పోరాటం చేస్తున్నారని చెప్పారు.

ఎఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ కలెక్టర్లు నోటీసులు ఇచ్చినా, ఎస్మా ప్రయోగించినా, షోకాజు నోటీసులు ఇచ్చిన అంగన్వాడీలు చెక్కుచెదరకుండా ఐక్యంగా పోరాటం చేయడం అభినందనీయమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వానికి అన్ని రాజకీయ పార్టీలు ఏకమై బుద్ధి చెప్పాలన్నారు.

జనసేన నియోజకవర్గం అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్ మాట్లాడుతూ అంగన్వాడీలు, స్కీం వర్కర్లు తాము చేసే న్యాయ పోరాటాలకు జనసేన అండగా ఉంటుందని చెప్పారు. అనంతరం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్, పిడిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, ప్రగతిశీల కార్మిక సమాఖ్య జిల్లా కమిటీ సభ్యులు కె.ఏడుకొండలు, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జె.బ్రహ్మయ్య, జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జి.జాన్‌పాల్ మాట్లాడారు. టిడిపి నాయకులు కె.వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు కె.రామారావు, సిలార్ మసూద్, పిడిఎం నాయకులు ఎన్.రామారావు, సిపిఐ నాయకులు యు.రంగయ్య, ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలి, మాజీ కౌన్సిలర్ బాబు పాల్గొన్నారు.

వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 31వ రోజుకు చేరుకుంది.సమ్మెలో భాగంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట సమ్మె శిబిరంలో గురువారం రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. పలువురు అంగన్‌వాడీలు రిలే దీక్షల్లో కూర్చున్నారు. సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, సిపిఐ నగర కార్యదర్శి కె.మాల్యాద్రి, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు యు.గనిరాజు, సిపిఐ ఎంఎల్ (ప్రజాపోరు) నాయకులు పి.కోటేశ్వరరావు, బహుజన సమాజ్‌వాది నాయకులు చిరుతనగండ్ల వాసు, జనతాదళ్ జిల్లా నాయకులు కె.వి. కృష్ణారావు, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు తదితరులు సంఘీభావం తెలిపారు. రిలే నిరాహార దీక్షలను జన జ్ఞాన వేదిక నగర నాయకులు కె.శ్రీదేవి ప్రారంభించగా అంగన్‌వాడీలు రామకోటేశ్వరి, రోజా, ప్రియాంక, నీలిమ ,తిరుపతమ్మ, ఏ.పద్మ, లక్ష్మీదుర్గ, కె.లక్ష్మి, కె.కళ్యాణి, సిహెచ్.శివరాజేశ్వరి, డి.అనూష, సిహెచ్.ప్రసన్న, పి.అనుష తదితరులు దీక్షల్లో కూర్చుకున్నారు. యూనియన్ నగర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నిర్బంధాలను ఎదుర్కొని ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల మొండి వైఖరితో ఉందన్నారు. నాలుగున్నరేళ్లలో నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, గ్యాస్ ఇతర అన్ని ధరలూ అనేక రెట్లు పెరిగినా అంగన్‌వాడీల వేతనాలు మాత్రం పెరగలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సి ఉందన్నారు. కనీస వేతనం కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని, కానీ కానీ అందులో సగం కూడా వీరికి దక్కట్లేదన్నారు. పేరుకు స్కీమ్ వర్కర్లు అయినా అంగన్‌వాడీ కేంద్రాలతోపాటు, ఇతర ప్రభుత్వ కార్యక్ర మాలు అనేకం చేయిస్తున్నారని, కావున వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.



ప్రజాశక్తి - అమరావతి : మండల కేంద్రమైన అమరావతిలో సమ్మె కొనసా గుతోంది. శిబిరంలో పొర్లు దండాలు పెడుతూ అంగన్వాడీలు నిరసన తెలిపారు. అనంతరం అంగన్వాడి హెల్పర్ అంజమ్మ మృతికి సంతాపం తెలిపారు. సిఐటియు నాయకులు బి.సూరిబాబు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వర్సిటీని సందర్శించిన నటరత్నాలు చలనచిత్ర దర్శకులు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ప్రముఖ చలన చిత్ర దర్శకులు నర్రా శివ నాగేశ్వరరావు గురువారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ను సందర్శించారు. విశ్వవిద్యాలయం లో నూతనంగా ఏర్పాటు చేసిన గాన గంధర్వ పద్మ విభూషణ్ ఎస్.పి. బాల సుబ్రహ్మణ్యం స్కూల్ ఆఫ్ పర్ఫార్మింగ్ ఆర్ట్స్ అందిస్తున్న కోర్సుల వివరాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. వినూత్న రీతిలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇలాంటి కోర్సులను విద్యార్థులకు అందించడంపై హర్షం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ గొప్ప ఆలోచనతో విద్యార్థుల మానసికోల్లాసానికి , వికాసానికి దోహదపడేలా సంగీత, నత్య,టీవీ చలన చిత్ర రంగాలపై విద్యార్థులలో దాగి ఉన్న కళలను పెంపొందింప చేసే విధంగా నూతన కోర్సులను ప్రవేశపెట్టడం సంతోషదాయకమని అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వారిలో ఉన్న కళా నైపుణ్యాన్ని మెరుగుపరచుకొని వారి జీవన విధానం పెరుగుపరుచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య జి.అనిత,డా.మండూరి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం నర్రా శివ నాగేశ్వరరావు దర్శకత్వంలో యల్లమాటి చంటి నిర్మాతగా రూపుదిద్దుకుని ఫిబ్రవరిలో విడుదల కాబోతున్న క్రైమ్,కామెడీ చలన చిత్రం "నట రత్నాలు" విశేషాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో బిగ్ బాస్ ఫేమ్ ఇనయా సుల్తానా,సుదర్శన్ రెడ్డి, రంగస్థలం మహేష్, తాగుబోతు రమేష్, అర్చన తదితరు నటించారని పేర్కొన్నారు.

'ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగింది'

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి ప్రభుత్వంపై ఉన్న ప్రజావ్యతిరేకతే టిడిపి,జనసేన కూటమి విజయానికి దోహదం చేస్తుందని జనసేనరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాసయాదవ్, టిడిపినాయకులు కోవెలమూడి రవీంద్ర అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక 18వ డివిజన్‌లో వారు పర్యటించారు. వచ్చే ఎన్నికల్లో వైసిపిపతకం ఖాయం అని వారు అన్నారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికివెళ్లి టిడిపి మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. తొలుత ఎన్‌టిఆర్,వడ్డెర రాజు ఓబన్న ఫోటోలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జగన్ రెడ్డి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలపై ప్రశ్న ల వర్షం కురిపిస్తూ చంద్రబాబు నిర్వహిస్తున్నసభలకు పెద్దసంఖ్యలో ప్రజలు హాజరుఅవుతుండటంతో వైసిపి నేతల గుండెల్లో రైళ్లుపరిగెడుతున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన ఎన్నో హామీలను వైసిపి ప్రభుత్వం విస్మరించిందన్నారు. టిడిపి నాయకులు నిమ్మల శేషయ్య, కనకాచారి, మల్లె నరసింహారావు, అమర్నాధ్ రెడ్డి,నాగేంద్ర ,సంకరావు , ప్రసాద్, కుమార్, చంద్రగిరి బాబు , జనసేన డివిజన్ అధ్యక్షుడు సానం రమేష్, ఆళ్ల హరి, నారదాసు ప్రసాద్,కరీం, ఇంతియాజ్ పాల్గొన్నారు.

ప్రజల ఆస్తులకు రక్షణ లేని భూహక్కు చట్టాన్ని రద్దు చేయాలి



ప్రజాశక్తి - తెనాలి

ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే వారి హక్కులకు భంగం కలిగే విధంగా చట్టాలను తేవడం బాధాకరమని, తక్షణమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని సిపిఎం ఏరియా కార్యదర్శి కె బాబు ప్రసాద్ అన్నారు. స్థానిక కోర్టు భవనాల వద్ద బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని కోరుతూ నిరసన దీక్షలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ పాటు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు రావూరి శివకష్ణ శిబిరాన్ని సందర్శించారు. నిరసన దీక్షలో ఉన్న బార్ అసోసియేషన్ బందానికి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ మాట్లాడుతూ కోర్టు పరిధిలోని అంశాలను రెవెన్యూశాఖ పరిధిలోకి తేవటం ద్వారా ప్రజలకు లాభం కంటే నష్టమే అధికమన్నారు. ఆర్ శివకష్ణ మాట్లాడుతూ న్యాయవాదుల ఆందోళనలో వాస్తవాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 27/23ను పున్ణపరిశీలించాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం వేణుగోపాలరావు, హరిదాసు గౌరీ శంకర్, బారసోసియేషన్ బందం, న్యాయవాదులు పాల్గొన్నారు.

పే(పీ)ట ముడి

(మొదటి పేజీ తరువాయి)

పెద్దకూరపాడు, మాచర్లలో నాయకులు, కార్యకర్తలతో లావు శ్రీకష్ణదేవరాయులకు మంచి సంబంధాలు ఉండటంతో పలు సేవా కార్యక్రమాలు చేయడంతో మరోసారి గెలిచే అవకాశం ఉందని అంటున్నారు. అలాగే వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల్లోకూడా కృష్ణదేవరాయులుకి వైసిపి సీనియర్ నాయకులతో సన్నిహిత సంబంధాలున్నాయి. చిలకలూరిపేటలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కూడా లావుకు మద్ధతుగాఉన్నారు. వినుకొండ లో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు కూడా కృష్ణదేవరాయులుకి అనుకూలంగా ఉన్నారు. అయితే తాను మొత్తం గ్రౌండ్ వర్కుమొదటి నుంచి చేసుకోవాల్సి వస్తుందని,రాజధాని ప్రభావంతో తాను గుంటూరులో పోటీ చేస్తే ఓటమి తప్పదనే భావనను లావు కృష్ణదేవ రాయులు పరోక్షంగా తన అనుయాయుల వద్ద వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో మొదటి నుంచి ఆయన నర్సరావుపేట నుంచి మరొక స్థానంకు వెళ్లేందుకు ఇష్టపడటం లేదు.

ఎయిమ్స్‌కు నీటి సరఫరా పైపులైపు పనులు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

రుసుమును జమకట్టి పైప్‌లైన్ పనులను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అటవీ శాఖ, రోడ్లు, భవనాలు శాఖ, ప్రజారోగ్య శాఖల అధికారులు సమన్వయంతో నీటి సరఫరాకు అవసరమైన పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఒ కె.చంద్రశేఖర్‌రావు, పబ్లిక్ హెల్త్ సూపరింటెండింగ్ ఇంజినీర్ శ్రీనివాస్, గుంటూరు అటవీ శాఖ అధికారి మహబూబ్ బాష, పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్యామ్ సుందర్ , ఆర్ అండ్ బి ఈ.ఈ సంపన్నరావు పాల్గొన్నారు.

కాల్వలో గల్లంతైన బాలుడు మృతి

మృతదేహాన్ని వెలికి తీసిన ఎన్డీఆర్‌ఎఫ్ బృందం

ప్రజాశక్తి తెనాలి

ఈత సరదా కోసం కాలువలో దిగి గల్లంతైన బాలుడు మృతి చెందాడు. మృతదేహాన్ని ఎన్డీఆర్‌ఎఫ్ బృందం గురువారం ఉదయం కాలువ నుంచి వెలికితీసింది. ఘటనపై కేసు నమోదు చేసిన రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు వెల్లడించిన వివరాల ప్రకారం రూరల్ పరిధిలోని సంఘం జాగర్లమూడి బకింగ్హామ్ కెనాల్ లో ఈత వేసేందుకు గుంటూరు ఏటుకూరు రోడ్డు దర్గా మాన్యం కు చెందిన కౌలూరి నాని (18) బుధవారం తన సోదరుడు, మరో ఇరువురు మిత్రులతో కలిసి వచ్చాడు. వారంతా గ్రామంలోని శివాలయం ఎదురుగా కాలువలో దిగారు. నీటి ఒరవడి ఉధృతంగా ఉండటంతో దానిని గమనించకుండా ముందుకు వెళ్ళిన నాని నీటి ఒరవడికి గల్లంతయ్యాడు. నానితో పాటు ఈతకు వచ్చిన మిత్ర బృందం విషయం అతని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చేరవేయడంతో వారంతా ఆ ప్రాంతానికి చేరుకుని గాలించారు. ఆచూకీ లేకపోవడంతో రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు జిల్లా కలెక్టర్‌కు, కలెక్టర్ నుంచి రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థకు సమాచారం ఇవ్వడంతో, బాలుడు కోసం గాలించేందుకు ఎన్డీఆర్‌ఎఫ్ బృందం రంగంలోకి దిగింది. బుధవారం రాత్రి గ్రామానికి చేరుకున్న బృందం గురువారం ఉదయం కాలువలో గాలింపు చేపట్టింది. గాలింపు సందర్భంగా బాలుడి మృత దేహం నీటిపై తేలియడటంతో దానిని వెలికి తీసి పోలీసులకు అప్పగించారు. ఘటన స్థలానికి చేరుకున్న బాలుడి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు బోరున విలవిలపించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆటోమొబైల్ షాప్‌లో పోలీసుల తనిఖీ

600 లీటర్ల నకిలీ ఇంజిన్ ఆయిల్ స్వాధీన

ప్రజాశక్తి - మాచర్ల : స్థానిక ఎండిఓ కార్యాలయం ఎదురుగా ఉన్న ఓ ఆటోమొబైల్ షాప్ పై పట్టణ సిఐ శరత్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు దాడి చేశారు. 600 లీటర్ల నకిలీ ఇంజన్ ఆయిల్ డబ్బాలను పట్టుకున్నారు. క్యాస్ట్రాల్ కంపెనీకి చెందిన అధికారి ఈ విజయకుమార్ మాచర్ల పట్టణంలో అదే కంపెనీకి చెందిన నకిలీ ఇంజన్ ఆయిల్ అమ్ముతున్నట్లుగా తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు మేరకు పట్టణ సీఐ శరత్ కుమార్, ఎస్ఐ, సిబ్బంది షాప్ పై దాడి చేసి ఆయిల్ డబ్బాలను సీజ్ చేశారు. క్యాస్ట్రాల్ కంపెనీకి చెందిన అధికారి జి విజయకుమార్ మాట్లాడుతూ తాను హైదరాబాద్ నుండి వచ్చానని కంపెనీ ఆదేశాల మేరకు పట్టణంలో నకిలీ ఆయిలు అమ్ముతున్నట్లుగా తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తన వద్ద ఉన్న ఒరిజినల్ ఆయిల్ డబ్బాలను విలేకరులకు చూపించారు. సిఐ మాట్లాడుతూ అధికారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని దర్యాప్తు అనంతరం వివరాలు తెలియజేస్తామన్నారు.

IN THE COURT OF THE HON'BLE V JR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD

O.S.NO. 5104 OF 2022

Between:

Radiant Systems (India)Pvt. Ltd., Rep.by its Associate Director,, Mr. B. Satyanaranyan, H.No. 8-2-120/113, 3rd Floor, Block-C Sanali info park, Raod No.2, Banjara Hills, Hyderabad-500034.
...Plaintiff

AND

Sri Yadla Prasanth ...Defendant

To

Sri Yadla Prasanth
S/o. Yadla Srinivasa Rao
Aged about 24 Yrs. Occ:Employee
Residing of 13-19-178,
1st Line, Sangadigunta,
Karmikula Colony Guntur,
Andhra Pradesh-522003

It is hereby notified that the Plaintiff filed the above Suit against you for recovery of amount and the above OS NO 5104 of 2022 is posted to 01-02-2024 for your appearance,

Therefore, you are hereby requested to appear on 01-02-2024 at 10.30 AM before the above said court in the above matter, failing which the matter will be decided ex-parte.

// BY ORDER//

K.GOPAL G.L.NARENDER
A.V.NARAYANA RAO
R.VIJAYA LAKSHMI
Advocate
#2-3-512/105. Bapunagar,
Amberpet, Hyderabad-13
Cell:93911 07680/ 86396 11197

కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-తాడేపల్లి :ఉండవల్లిలోని రాజగృహంలో గురువారం విశాలాంధ్ర నూతన సంవత్సర కేలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ మనవడు డాక్టర్ యశ్వంత్ అంబేద్కర్, రత్నప్రదీప్, కె.రామారావు, టి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవ సమాచారాన్ని తెలియజేస్తున్న లెఫ్ట్ ఓరియంటడ్ పత్రికలు మరింత అభివృద్ధి కావాలనా ఆకాంక్షించారు.

నారా లోకేష్‌ను కలిసిన బేగ్ అనుచరులు

ప్రజాశక్తి-తాడేపల్లి :విజయవాడ పశ్చిమ నియోకజవర్గ ముస్లిం మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్ గురువారం తన అనుచరులతో కలిసి ఉండవల్లిలోని నారా లోకేష్ ఇంట్లో కలిశారు. తామంతా టిడిపిలోనే ఉంటామని, కేశినేని నాని ప్రకటనను తాము విశ్వసించడం లేదని చెప్పారు. అతనితో వెళ్లేది లేదని తేల్చిచెప్పారు.

వాలంటీర్ల తొలగింపు

ప్రజాశక్తి-తాడేపల్లి :తాడేపల్లి పట్టణంలో ఐదుగురు వాలంటీర్లను తొలగిస్తూ ఎంటిఎంసి కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ గురువారం ఉత్తర్వుల జారీ చేశారు. ఉండవల్లి 13వ సచివాలయం పరిధిలోని నాగశ్రీ, 15వ సచివాలయం దిలీప్‌కుమార్, మణితేజ, 14వ సచివాలయం సుబ్రహ్మణ్య ప్రశాంత్, 15వ సచివాలయం రవిప్రసాద్ తొలగించిన వారిలో ఉన్నారు. వీరిని ఎందుకు తొలగించారనే సమాచారం మాత్రం పేర్కొనలేదు.



శారీరక వ్యాయామానికి క్రీడలు దోహదం

ప్రజాశక్తి-తాడేపల్లి :శరీర వ్యాయామానికి ఆటలు దోహదం చేస్తాయని ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఎస్.వెంకట్రావు అన్నారు. పట్టణంలోని లీలా సుందరయ్య కళా వేదిక ప్రాంగణం వద్ద సంక్రాంతి సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు జీవితంలో భాగం కావాలన్నారు. ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులను వివిధ రకాల ఆటలు ఆడించడం ద్వారా వారి మేధోశక్తిని పెంపొందించడంతో పాటు వారిలో ఉన్న శక్తియుక్తులను వెలికితీయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు పి.గిరిజ, ఉషారాణి, కొట్టె కరుణాకరరావు, కొండబాబు, రామారావు, కె.ప్రభాకర్, కంప్యూటర్ ఉపాధ్యాయురాలు శ్రీవాణి, పద్మ, అరుణ, కుమారి తదితరులు పాల్గొన్నారు. మహిళలకు మ్యూజికల్ చైర్స్, షార్ట్‌పుట్, ముగ్గుల పోటీలు నిర్వహించారు. కోలాట ప్రదర్శన నిర్వహించారు.

IN THE COURT OF THE MVACT CUM XXV ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT: AT HYDERABAD

O.P.No. 1045 of 2023

Between:

Mallela Santhi ...Petitioner

AND

Pulipati Srinivasa Rao and others ...Respondents

To,

A. Srinivasa Rao S/o Venkateswarlu Aged Major, Occ: Driver R/o. 5-1-17, Ambedkar Colony, Sattenapalli, Guntur Dist.

Please take notice that the above petitioner had filed the case for grant of compensation for injuries sustained by name Mallela Santhi in a motor vehicle accident which occurred on 19-02-2023 under the limits of P.S. Sattenapalli Town

The above case is posted to 19-02-2024 at 10-30 AM for your, appearance and counter, If you fail to appear before this Hon'ble Court on specified date and time either on person or through an advocate, else the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)

K.ANAND REDDY
D. VENKAT RAMANA
ADVOCATES
Office :Flat No. 212, Jamuna Towers, Opp: Yashoda Hospital, Malakpet, Hyderabad-500036
Cell:9848052455, 9848051707

బహిరంగ ప్రకటన

నా క్లయింటు పల్నాడుజిల్లా, పిడుగురాళ్ళ మున్సిపాలిటీ, పట్టణం మరియు గ్రామ నివాసి అయిన శానం లేటు కోటేశ్వరరావు గారి కుమారుడు శానం శంకర శ్రీనివాసరావు తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తి అయిన య 0-16 సెంట్లు ఖాళీ స్థలానికి పిడుగురాళ్ళ గ్రామ నివాసులు అయిన 1) శానం కోటేశ్వరమ్మ, భర్త : లేటు కోటేశ్వరరావు 2) శానం సాంబశివరావు తండ్రి : లేటు కోటేశ్వరరావు అను వారలు నా క్లయింటు స్వాధీన అనుభవమునకు అడ్డు ఆటంకములు కలుగజేయటం వలన వారిపై పిడుగురాళ్ళ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు యందు వారిపై పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వులు పొందవు నిమిత్తం దావా ఒ.యస్.83/2023 దావా పెండింగ్‌లో వున్నది. సదరు దావా నిల్వలో వుండగా సదరు ప్రతివాదులు గాని, వారి అనుచరులుగాని నా క్లయింటుకు తెలియకుండా తప్పుడు కాగితాలు సృష్టించి, తప్పుడు రిజిష్టరు చేయించుటకు ప్రయత్నాలు చేయుచున్నారు అని అలా జరిగిన యెడల నా క్లయింటు దావాకు గాని హక్కుకు గానీ భంగం కల్గించిన యెడల మీపై చట్ట ప్రకారం సివిల్ మరియు క్రిమినల్ చర్యలు జరుపబడునని ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి నా క్లయింటు పరంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు : పల్నాడుజిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ళ సబ్ రిజిష్టరు వారి యిలాకా పిడుగురాళ్ళ గ్రామం నందు డి.నెం.198/1న య 0-16సెంట్లు ఖాళీ స్థలంకు హద్దులు

తూర్పు : దారి, దక్షిణం : కొనకండ్ల నరసింహారావు భూమి, పడమర : వజ్రాల వెంకటరెడ్డి స్థలం, ఉత్తరం : దారి.

కె.కుమారస్వామి,
వాది తరఫు న్యాయవాది.
పిడుగురాళ్ళ. సెల్: 9849581852

In The Court of The principal Seniar Civil Judge Bapatla.

O.P.NO:45/2023.

Between:
Chandu Venkata Padmavati ...Petitioner.
V/S
Chandu Subbarao
S/o Sambaiah,Nagarjuna Nagar,Cherlagudipadu,Gurajala, Palnadu, Dst .....Respondent.

పై నంబరు గల పిటిషన్‌లో పిటిషనర్ మీకు ఎన్నిసార్లు నోటీసు పంపినప్పటికీ తీసుకొనాక జాప్యం చేయుచున్నందున గౌరవ కోర్టు వారు మీకు నోటీసును పేపర్ పబ్లికేషన్ ద్వారా ఇచ్చుటకు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు పై తెలిపిన కేసు వాయిదా ది : 30 -01- 2024 అయిఉన్నది. కావున మీరు ఆరోజున స్వయముగా గాని లేదా మీప్లీడరు గారి ద్వారా గాని పైతెలిపిన తారీఖున ఉదయం 10:30 గంటలకు సదరు కోర్టు వారు ఎదుట హాజరు పర్చి మీఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేదీ : 30-01- 2024.

వూట్ల రామారావు,
అడ్వకేట్, బాపట్ల .
సెల్ : 9346910728.

రజక వృత్తిదారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం నూతన సంవత్సరం 2024 క్యాలెండర్ గురువారం స్థానిక బృందావన్‌గార్డెన్స్‌లోని సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మండూరు వెంకట నరసయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంపాటి చిన్న కొండయ్య సీతయ్య నగర నాయకులు పేరుపాలెం రాంబాబు, అద్దంకి సాంబశివరావు పాల్గొన్నారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం చేయాలని, రాష్ట్ర బడ్జెట్‌లో రజక అభివద్ధి కార్పొరేషన్‌కు రూ.5వేల కోట్లు నిధులు కేటాయించాలని వెంకట నర్సయ్య ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

హరిదాసుల చక్క భజనతో మారుమోగిన విజయకీలాద్రి

ప్రజాశక్తి-తాడేపల్లి : హరిదాసులు (మాలదాసులు) చక్క భజనలతో సీతానగరంలోని విజయకీలాద్రి క్షేత్రం మారుమోగింది. అంతరించిపోతున్న హరిదాసులు, చెక్కభజనల కళా ఔనత్యాన్ని బయటకు తీసుకురావడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నా. అహోబిల రామనుజ జీయర్‌స్వామి ప్రారంభించిన ఈ కార్యక్రమంలో వివిధ రకాల వేషాలతో కోలాట బృందాలతో గిరిప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కె.దుర్గారావు, టి.పవన్, శ్రీకాంత్ శర్మ, జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్టు ఆశ్రమ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

పురపాలకసంఘ కార్యాలయము, తెనాలి

బహిరంగ వేలము నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 87/2022/ఎ1 తేది : 05-01-2024

తెనాలి పురపాలక సంఘ పరిధిలోని దిగువ తెలిపిన షాపు రూమునకు సంబంధించి బహిరంగ వేలము నోటీసుఈ క్రింద తెలియజేయబడిన విధముగా ది. 18-01-2024 గురువారం ఉదయం 11-00 గం.లకు పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు గారిచేగాని లేక వారి అనుమతి పొందిన మరి ఏ ఇతర అధికారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.నెం.	వేలం నిర్వహణ అంశము పేరు	ప్రారంభ ధరావత్తు (రూ.)	దాఖలు చేయ వలసిన సాల్వెన్సీ
1.	శ్రీ మహాత్మాగాంధీ మరియు త్రిపురనేని రామస్వామి చౌదరి మున్సిపల్ కూరగాయల మార్కెట్ కాంప్లెక్స్ షాపు నెం.10	10,000/-	1,00,000/-

వేలం పాటలో పాల్గొనదలచిన వారు ముందుగా పై ప్రకటించిన విధముగా ధరావత్తు సొమ్ము, సాల్వెన్సీ ధ్రువపత్రము మరియు ఇ.సి. ధ్రువపత్రములు ముందుగా దాఖలు చేసి వేలములో పాల్గొనవలెను. సాల్వెన్సీ ధ్రువపత్రము లేనివారు సాల్వెన్సీ మొత్తమును నగదు రూపములో పురపాలక సంఘమునకు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. వేలం తేదీలు మార్పు చేయు విషయములో కమీషనర్ గారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములు కార్యాలయ పనివేళల యందు రెవెన్యూ సెక్షన్ నందు సంప్రదించి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు,
తెనాలి పురపాలక సంఘము

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు, మంగళగిరి

ఐ.పి. నెం. 4/2023

బిట్వీన్ :
మన్నవ శ్రీనివాసరావు ... పిటీషనర్
మరియు
కళ్లం రామిరెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
టు :

1. కళ్లం రామిరెడ్డి (1వ రెస్పాండెంట్) S/o : బ్రహ్మారెడ్డి, నివాసం : డోర్ నెం. 1-35, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా.
2. కళ్లం రాము (10వ రెస్పాండెంట్) S/o : వీరారెడ్డి, నివాసం : డోర్ నెం. 2-160, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా.
3. కళ్లం రవికుమార్ రెడ్డి (11వ రెస్పాండెంట్) S/o : రాజారెడ్డి, నివాసం : డోర్ నెం. 2-160, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా.
4. యడ్లపల్లి శ్రీనివాసరావు (15వ రెస్పాండెంట్) S/o : వెంకటేశ్వరరావు, నివాసం : డోర్ నెం. 2-153, పెనుమాక గ్రామం, తాడేపల్లి మండలం, గుంటూరుజిల్లా.

పై నెంబరు ఇన్‌సాల్వెన్సీ పిటీషన్‌లో రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టువారు నోటీసులు జారీచేయు నిమిత్తం ఈ పత్రికా ప్రకటన ద్వారా ది. 28-02-2024 తేదీకి వాయిదా వేసియున్నారు. కావున సదరు రెస్పాండెంట్స్ అయిన మీరు పై తెలియపరచిన తేదీన పైన సూచించిన శ్రీ కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ మాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించెదరని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఆదేశముల ప్రకారం)

వాయిదాతేది : 28-02-2024

ఇట్లు
దొడ్డక బ్రహ్మయ్య,
న్యాయవాది, మంగళగిరి.
సెల్ : 98493 79667

మంగళగిరి,
తేది:11-1-2024

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా పేరు చెన్నుపాటి భువనేశ్వరి తండ్రి చెన్నుపాటి నారాయణ, పల్నాడుజిల్లా, అమరావతి మండలం, మండెపూడి గ్రామనివాసి. నేను ఏడు సంవత్సరాల క్రితం మా తండ్రిగారైన చెన్నుపాటి నారాయణ గారి వద్ద నుండి నెమలికల్లు గ్రామ సర్వే నెం. 338-4లో 193.6 చ.గ. భూమిని దఖలు పరచుకున్నాను. ఆ దస్తావేజులు మండెపూడి నుండి అమరావతికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినవి. ఎంత వెదికినా కనిపించలేదు. కాబట్టి పోయినట్లు గుర్తించాను. కావున నా దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల నా ఫోన్ నెంబర్ 9912140830కు సమాచారం ఇచ్చి అందజేయ గలరని మనవి.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

చిలకలూరిపేట లోని గుండయ్యాతోటలో గల నా ఇంటి డోర్ నం.31- 75 నుంచి అన్నపురెడ్డి కళ్యాణ్ చక్రవర్తి అను నేను నా స్థలం తాలూకా ఒరిజినల్ డాక్యుమెంట్ నం. 2539/1978 (తేదీ: 16-08-1978) ను 25-12-2023 వ తేదీన నా డాక్యుమెంట్ ను ఫోటోస్టాట్ తీయించుకొను నిమ్మిత్తం సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్దకు నా మోటార్ సైకిల్‌పై తీసుకొనివెళ్లి చూసుకొనగా అవిలేవు. నా డాక్యుమెంట్ ఎక్కడో పడిపోయినది. కావున అవి దొరికిన వారు నా సెల్ నం.981996246 కు ఫోన్ చేసి ఇవ్వగలరు. లేదా పై అడ్రస్‌కు తెచ్చి ఇవ్వగలరు.



కేలండర్లను ఆవిష్కరిస్తున్న డిఆర్ఒ వినాయకం, నాయకులు

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కేలండర్ల ఆవిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ 2024 కేలండర్లను జిల్లా రెవిన్యూ అధికారి కె.వినాయకం కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆవిష్కరించారు. క్యాలెండర్‌లో పొందుపరిచిన పోరాటాల చిత్రాలను ఆసక్తిగా పరిశీలించి నాయకులను అభినందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.సాయికుమార్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, జిల్లా అధ్యక్షులు వి.తులసి, నాయకులు సిద్దూ, గణా, రోహిత్ పాల్గొన్నారు.



పొలాల్లో జిల్లా వ్యవసాయాధికారి పరిశీలన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

మండలంలోని పసుమర్రులో శనగ, పొగాకు పైర్లను పల్నాడు జిల్లా వ్యవసాయాధికారి ఐ.మురళి గురువారం పరిశీలించారు. తెగుళ్ల నివారణకు పలు సూచనలు చేశారు. ఈ-క్రాప్ నమోదు, ప్రయోజనాలను రైతులకు వివరించి ప్రతిఒక్కరూ ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని కోరారు. అనంతరం ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చరల్ ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ఏవో టి.శ్రీలత, ఏఈవోలు ఆర్‌బికెల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ తికమక నిర్ణయాలు మార్చుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి- సత్తెనపల్లి

సత్తెనపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ వారు తమ తికమక నిర్ణయాలు ఉపసంహరించుకోవాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి డిమాండ్ చేశారు. బస్టాండ్‌లో బస్సుల రాకపోకలను పాత పద్ధతుల్లోనే కొనసాగించాలని డిపో మేనేజర్, రీజినల్ మేనేజర్‌కు ఈమెయిల్ ద్వారా గురువారం వినతిపత్రాలు పంపారు. పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సుల రాకపోకలను ఫ్రీ లెఫ్ట్ పేరుతో గతంలో ఉన్నదానికి భిన్నంగా రివర్స్ చేశారు. బస్సులు బస్టాండ్ లోనికి వెళ్లే ద్వారాన్ని బయటకు వచ్చే ద్వారం గాను, బయటకు వచ్చే ద్వారాన్ని లోనికి వెళ్లే దూరంగానూ మార్చారు. దీనివల్ల ప్రయాణికులు, ఆర్టీసీ కండక్టర్లు, డ్రైవర్లు, సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఈ విధానం సరిగా లేదని, పాత పద్ధతిలోనే బస్టాండ్‌లోకి రాకపోకలు నిర్వహించాలని లక్ష్మీశ్వరరెడ్డి కోరారు. ఈ విషయమై ఫోన్ ద్వారా డిపో మేనేజర్‌ను సంప్రదించగా తన చేతుల్లో ఏమీ లేదని, పైనుండి వచ్చిన ఆదేశాలు అమలు చేస్తున్నామని చెప్పారని అన్నారు. గతంలో ప్రయాణికులు బస్సులో నుంచి దిగేటప్పుడు లేదా బస్సులోకి ఎక్కేటప్పుడు ప్లాట్‌ఫారం మీదకు నేరుగా దిగటం గాని ఎక్కటం గానీ ఉండేదని, ఇప్పుడు ప్లాట్‌ఫారం డ్రైవర్ వైపు వస్తోందని, కండక్టర్ వైపు నుంచి ప్రయాణికులు దిగే వాకిలి ప్లాట్‌ఫారం బయట బస్సుల రవాణా ప్రదేశంలోకి వస్తోందని తెలిపారు. పిడుగురాళ్ల, మాచర్ల వెళ్లే ప్రయాణికులు బస్టాండ్ వెలుపల బస్సులు తిరిగే రవాణా ప్రదేశంలో బస్సు ఎక్కటం కోసం నిరీక్షించాల్సి వస్తోందని, ఒకవేళ ఆర్టీసీ వారు ఫ్రీ లెఫ్ట్ పేరుతో పాత పద్ధతిని మార్చాలనుకుంటే మొత్తం బస్టాండ్ నిర్మాణాన్ని, ప్లాట్ఫారాల నిర్మాణాన్ని పడగొట్టించి కొత్త పద్ధతుల్లో నిర్మించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

మా ఆవేదన సిఎంకు ఇంకా చేరలేదా?

మంత్రుల ప్రకటనలు విడ్డూరం - అంగన్వాడీల ఆగ్రహం - 31వ రోజు కొనసాగిన సమ్మె



నరసరావుపేట



చిలకలూరిపేట

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం 31 రోజుకు చేరుకుంది. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట స్టేషన్ రోడ్‌లోని గాంధీ పార్క్ వద్ద ధర్నా చౌక్‌లో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శిబిరంలో 24 గంటల దీక్షలకు కూర్చున్న అంగన్వాడీలకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి పూలమాలలేసి దీక్షలు ప్రారంభించారు. అంగన్వాడీలకు సంఘీభావంగా శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి మాట్లాడుతూ ప్రభుత్వం బెదిరింపు చర్యలకు పాల్పడి ఎస్మా ప్రయోగంతో సమ్మె అణచివేతకు ఒడికట్టడం దుర్మార్గమన్నారు. డిమాండ్లను పరిష్కరించుకుంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సమ్మెను విరమించేది లేదని స్పష్టం చేశారు. కార్మిక వర్గ ఉద్యమాలు అణచి వేయడానికి 1981లో నాటి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎస్మా చట్టం ప్రధానంగా నీటి సరఫరా, విద్యుత్, ఆసుపత్రులు, రైల్వే ఇతర రవాణా రంగాలకు తప్పనిసరి అయితేనే ప్రయోగిస్తారని, గతంలో తమిళనాడులో ఎస్మాను ప్రయోగించిన ప్రభుత్వం కుప్పకూలిందని గుర్తు చేశారు. అంగన్వాడీలకు సంఘీభావంగా గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో విరోచితమైన పోరాటంలో అంగన్వాడీల సమ్మె అన్నారు. ఎస్మాతోపాటు అధికారులు షోకాజు నోటీసులు జారీ చేస్తూ భయపెడుతున్నా అంగన్వాడీలు వెనక్కి తగ్గకుండా సమ్మె కొనసాగించడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రధాన సమస్యలు పరిష్కారం చేయకుండా చాలా సమస్యలు పరిష్కారం చేశామంటూ మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చర్చల పేరుతో నాయకులను సైతం బెదిరింపులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కోట నాయక్, అంగన్వాడీలు కవిత, నిర్మల, సాయి మాధవి, పద్మ, కరిమున్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

సురేష్ మహల్ రోడ్డులోని సమ్మె శిబిరంలో బుధవారం రాత్రి నుండి అందరూ టెంటులోనే ఉంటూ కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. గురువారం 31వ రోజు సమ్మె సందర్భంగా 31 సంఖ్య ఆకారంలో కొవ్వొత్తులు వెలిగించారు. యుటిఎఫ్ నాయకులు రవికుమార్, రమేష్‌బాబు, నాగేంద్రుడు, అజయ్ కుమార్, రామారావు, మల్లికార్జునరావు, జిలాని, ఎఐవైఎఫ్ నాయకులు ఎం.సుబ్బారావు, సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, నాయకులు శివరామకృష్ణ, బి.వెంకటేశ్వర్లు, ఎ.ఆంజనేయులు మద్దతు తెలిపారు. అంగన్వాడీ నాయకులు ఎ.లక్ష్మీప్రసన్న, పి.ఉమాశంకరి, జి.పద్మ, సిహెచ్ గాయత్రి, డి.శ్రీదేవి, నగరాజకుమారి, జైసూర్య, కృష్ణకుమారి, నిర్మల, నాసరమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక శాఖ గ్రంథాలయం వద్ద సమ్మె శిబిరం కొనసాగుతోంది. దీక్షలో కూర్చున్న పది మందికి యూనియన్ సెక్టార్ అధ్యక్షులు జి.సావిత్రి పూలమాలలేసి దీక్షలను ప్రారంభించారు. రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బి.శంకరరావు మద్దతుగా మాట్లాడారు. ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు పాటలు పాడి ఉత్సాహపరిచారు. వీధి నాటకాలు, వివిధ కళారూపాల ద్వారా అంగన్వాడీల సమస్యలను ఎతుగెత్తి చాటడంతోపాటు ప్రభుత్వ విధానాలను ఎండగడతామని చెప్పారు. సిఐటియు నాయకులు ఎస్.బాబు, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎస్.లూథర్, సిఐటియు మండల కన్వనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల :

సమ్మె శిబిరాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు సందర్శించి మద్దతుగా మాట్లాడారు. ఎస్మా చట్టాన్ని ప్రయోగించి అంగన్వాడీలను కట్టడం చేయాలని చూస్తే ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరించారు. ఐసిడిఎస్ అధికారులు, సూపర్వైజర్లు నోటీసులు పంచడాని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, ప్రాజెక్టు నాయకులు డి శాంతమణి, శివరంజని, సుజాత, కవిత, వెంకటరమణ, కృష్ణాంజలి, జయశ్రీ, అరుణ, స్వప్న, శివపార్వతి, సఫియా, ఆషా, జయ కుమారి, లలిత, రమణ పాల్గొన్నారు.



పిడుగురాళ్ల



క్రోసూరు



సత్తెనపల్లి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

స్థానిక తాలూకా సెంటర్లో సమ్మె శిబిరం కొనసాగుతోంది. సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, యూనియన్ సత్తెనపల్లి ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు జి.సుజాత, ఎం.అహల్య, నాయకులు ధనలక్ష్మి, చాముండేశ్వరి, జ్యోతి, అంజలి మరియు ముప్పాళ్ళ, రాజుపాలెం, సత్తెనపల్లి మండలాలకు చెందిన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పట్టణంలో సమ్మె శిబిరం కొనసాగుతోంది. గురువారం శిబిరాన్ని నాయకులు ఉపారాణి ప్రారంభించి మాట్లాడారు. తమ మొర ఆలకించాలని ఆంగన్‌వాడీలు న్యాయదేవత వేషధారిని వేడుకున్నారు. నాయకులు ఇందిర, కె.పద్మావతి, శాంతలత, కోటేశ్వరి, సుందరలీల, శారద, దుర్గా శివలక్ష్మి, రుక్మిణి, జయలక్ష్మి, శివపార్వతి, లీలావతి, వెంకటరమణ, సైదమ్మ, చిలకమ్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - క్రోసూరు

మండల కేంద్రమైన క్రోసూరులో సమ్మె శిబిరం కొనసాగుతోంది. పలువురు అంగన్వాడీలు మాట్లాడుతూ నెలరోజులుగా సమ్మె చేస్తున్నామని, పలుమార్లు మంత్రులు చర్చించారని, ఇంకా సీఎం దృష్టికి తీసుకెళ్తామని చెబుతుండడం ఏమిటని మండిపడ్డారు. కీలక విషయాలను విస్మరించి ఎన్నిసార్లు చర్చించినా ఫలితం ఏమిటని ప్రశ్నించారు.



వినుకొండ



మాచర్ల

కొత్తగా 108507 ఓట్ల నమోదు.. 101370 తొలగింపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రానున్న ఎన్నికలు అవాంఛనీయ ఘటనలేమీ లేకుండా ప్రశాంతంగా, పారదర్శంగా నిర్వహించడానికి ప్రతిఒక్కరూ సహకరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్పందన సమావేశ మందిరంలో గురువారం డిఆర్ఒ వినాయకంతో కలిసి కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. జిల్లాలోని 1926 పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రత్యేక సారాంశ సవరణ-2024 కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 108507 నూతన ఓట్లను నమోదు చేయగా 101370 ఓట్లు తొలగించామని తెలిపారు. వి.వి.ప్యాట్స్ 130 శాతం అందుబాటులో ఉంచామన్నారు. 26083 మంది వికలాంగులు ఓటు హక్కు కలిగి ఉన్నారన్నారు. 80 ఏళ్ల ఓటర్లు 25590 మంది ఉండగా వందేళ్లు దాటిన వారు 58 మంది ఉన్నారన్నారు. మొత్తం 2326664 మంది జనాభా ఉండగా గతేడాది చివరినాటికి వీరిలో 179011 మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. ఈ నెల 10వ తేదీ నాటికి 6376 మంది చెంచుల్లో 3998 మంది ఓటుహక్కు కలిగి ఉన్నారని ప్రకటించారు. ఈ నెల 12వ తేది నుండి ఫ్రీజింగ్ ఉంటుందని, జనవరి-22న మదర్ రోల్ ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎన్నికల విధుల నిర్వహణలో లోపాలుంటే తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి : పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్

ప్రజాశక్తి
గుంటూరు
5
శుక్రవారం 12 జనవరి 2024



మేడికొండూరులో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు



మంగళగిరిలో అంగన్వాడీలనుద్దేశించి మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి

కోటి సంతకాలతో మహిళా సంక్షేమ అధికారికి వినతి



చేబ్రోలులో



పెదకాకాని



పెదనందిపాడులో



పొన్నూరులో



ఫిరంగిపురంలో



తాడికొండలో



తుళ్లూరులో



తెనాలిలో

ప్రజాశక్తి – మంగళగిరి

అంగన్వాడీలను బెదిరించే అధికారులపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి రమాదేవి అన్నారు. మంగళగిరి ఐసిడిఎస్ పరిధిలో సూపర్వైజర్లు అంగన్వాడి టీచర్లను, హెల్పర్లను సూపర్వైజర్లు బెదిరించడాన్ని నిరసిస్తూ గురువారం మంగళగిరి ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడీ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 31 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నారు. సూపర్వైజర్ల బెదిరింపులు, మహిళా పోలీసులు నోటీసులు అందజేసే విధానం, ఉద్యోగాలు తీసేస్తామని చెప్పడం ఈ చర్యలకు నిరసనగా అంబేద్కర్ సెంటర్లో గల నిరవధిక సమ్మె శిబిరం నుండి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నెరవేర్చమని ఆందోళన చేస్తుంటే అంగన్వాడీల పట్ల ప్రభుత్వ విధానం నిరంకుశంగా ఉందని అన్నారు. ఎస్మా చట్టాన్ని ఉపయోగించడం దారుణమని అన్నారు. దీన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్మా చట్టాన్ని అమలు చేసిన అన్ని ప్రభుత్వాలను ఉద్యోగులు ఇంటికి పంపించారని అన్నారు. అంగన్వాడీలు లక్ష కుటుంబాలు ఉంటే వారికి అండగా మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు ఉన్నాయని అన్నారు. కోటి సంతకాలు సేకరించి మహిళల సంక్షేమ అధికారికి వినతిపత్రం అందజేయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలు రోజు సమ్మె శిబిరంలో పాల్గొనే కంటే తాడేపల్లి ప్యాలెస్ ని ముట్టడిస్తే సమస్య పరిష్కారం అవుతుందని అంగన్వాడీలు చెబుతున్నారని అన్నారు. వీరికి తోడు కోటి మంది డ్వాక్రా మహిళలు ఉన్నారని, అందరూ ఐక్యంగా ఉద్యమిస్తే ప్రభుత్వం దిగివస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై నేతాజీ, సిఐటియు జిల్లా నాయకులు వేముల దుర్గారావు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, నాయకులు వై కమలాకర్, బి వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ నాయకులు టి వెంకటయ్య, అంగన్వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐద్వా ప్రచురణ పత్రిక చైతన్య మానవి పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంగళగిరి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంగన్వాడీల నిరసన శిబిరాన్ని సందర్శించి పట్టణ టీడీపీ అధ్యక్షులు దామర్ల రాజు, నాయకులు టి పార్థసారధి, గోవాడ దుర్గారాలు తదితరులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి – మేడికొండూరు, ఫిరంగిపురం : మేడికొండూరు, ఫిరంగిపురం మండల కేంద్రాల్లో అంగన్వాడీల సమ్మె శిబిరాలను సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు గురువారం సందర్శించి వారికి మద్దతు తెలిపారు. రామారావు మాట్లాడుతు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ కార్యకర్తలను కార్మికులుగా గుర్తించి రూ. 26 వేలు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వీరిని కార్మికులుగా గుర్తించకుండా ఉద్యోగులుగా గుర్తించకుండా స్కీం వర్కర్స్ అని నామకరణం చేసి ఏ బెనిఫిట్ అందకుండా బానిస పని చేయించుకుంటున్నారన్నారు. అంగన్వాడీ మహిళలను అసభ్య పదజాలంతో దూషించిన ప్రజాప్రతినిధుల వైఖరిని సిపిఎం ఖండిస్తుందన్నారు. అంగన్వాడీ ప్రధానమైన డిమాండ్ ను అంగీకరించి వ్రాత పూర్వక హామీ ఇచ్చే వరకు సమ్మెను కొనసాగించాలన్నారు. కాంగ్రెస్పార్టీ నాయకులు కోట గోపాక్రిష్ణ, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, నాయకులు బి రామకృష్ణ, ఎస్ఎం భాష, ఎండి సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి–తెనాలిరూరల్ : విఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల ఎదురు తెనాలి విజయవాడ రహదారిపై నిర్వహిస్తున్న అంగన్వాడి సమ్మెకు సిఐటియు సిపిఎం పార్టీల నాయకులు కొల్లిపర బాబుప్రసాద్, షేక్ హుస్సేన్ వలి తమ పూర్తి మద్దతును తెలిపారు. సమ్మె ప్రారంభించి 31 రోజులకు చేరుకోవటంతో కుర్చీలను తల మీద పెట్టుకుని వినూత్న ప్రదర్శన చేశారు. వీరికి సిపిఎం నాయకులు కె బాబూ ప్రసాద్, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక, సమాచార హక్కు ప్రచార వేదిక సభ్యులు ఆర్ శివరామ కృష్ణ, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాస్, సాయి, నవీన్, ప్రకాష్ తదితరులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. పండ్లు పంచి మేలు జరగాలని ఆశించారు. కార్యక్రమంలో , ఎం తిరుపతమ్మ, కె శివ పార్వతి, కె కోటేశ్వరమ్మ, ఎస్కె మున్ని, వి సుబ్బలక్ష్మి, ఎస్ ప్రశాంతి దీక్షలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి – చేబ్రోలు : చేబ్రోలులో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, వ్యకాస జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ప్రసంగించారు. అంగన్వాడీలకు ఆగమేఘాల మీద మెమోలు ఇచ్చి భయభ్రాంతులకు గురి చేయటం సరికాదని అన్నారు. ఇచ్చిన మెమోలు కూడా అబద్ధాలతో కూడిన సమాచారమే తప్ప నిజాయితీ లేకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ : పొన్నూరు పట్టణం లోని తాసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ చేస్తు న్న సమ్మె గురువారం 31వ రోజు చేరుకుంది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి ఈమని. అప్పారావు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి – పెదకాకాని రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాటల తప్పారని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై. నేతాజీ అన్నారు. గురువారం పెదకాకాని సెంటర్లో అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ చేస్తున్న సమ్మె 31వ,రోజుకు చేరింది. ఈ సందర్భంగా నేతాజీ మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు మల్లికార్జునరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ, రాజ్యలక్ష్మి, కనకవల్లి, రాజా రమేష్ తరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – పెదనందిపాడు రూరల్ : పెదనందిపాడు లో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె గురువారానికి 31వ రోజుకు చేరుకున్నది. సంఘ మండల అధ్యక్షురాలు శివకుమారి కార్యదర్శి శ్రీదేవి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి మనసు మారి తమకు న్యాయం చేయాలని నిలబడి నమస్కారము చేస్తూ తమ నిరసన లు వ్యక్తం చేశారు.

ప్రజాశక్తి – తాడికొండ : అంగన్వాడీలకు తమను పూర్తి మద్దతు ఉంటుందని టిడిపి జనసేన పార్టీలు తెలిపాయి. తాడికొండ పోలీస్ స్టేషన్ వద్ద అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారానికై చేస్తున్న జనసేన పార్టీ మండల అధ్యక్షులు గొలకవరపు నరేష్ టీడీపీ నాయకులు బండ్ల కోటేశ్వరరావు, ధనేకుల హరిబాబు, సిఐటియు నాయకులు ఎడ్లపల్లి గాంధీ రామ్మోహన్రావు, భాస్కర్ రావు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి – తుళ్లూరు

పోరాటం మీతో మొదలైంది.. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా హక్కులు సాధించేవరకు పోరాడండి.. మేము మద్దతుగా నిలుస్తామని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్, మురళి అన్నారు. అంగన్వాడీల సమ్మె గురువారంతో 31వ రోజుకు చేరింది. స్థానిక బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న సమ్మె శిబిరం వద్దకు రాజశేఖర్, మురళి వచ్చి సంఘీభావం తెలిపారు. అనంతరం సిఐ టియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్య రాజు మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ మండల అధ్యక్ష, కార్యదర్శి స్వర్ణలత, కరి మూన్,రజనీ తదితరులు నాయకత్వం వహించారు.

హామీలు విస్మరిస్తే మళ్లీ సమ్మె : సిఐటియు

ప్రజాశక్తి మంగళగిరి : మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే మళ్లీ మున్సిపల్ కార్మికులు సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చంగయ్యా అన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మె తాత్కాలికంగా వాయిదా పడిన తర్వాత గురువారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కార్మికుల విస్తృత సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు నాయకులు ఎం బాలాజీ అధ్యక్ష వహించారు. ఈ సందర్భంగా చంగయ్య మాట్లాడుతూ సమ్మె వలన కొన్ని కోరికలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు జీవోలు విడుదల చేసి అమలు చేయాలని అన్నారు. సిఐటియు సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ 16 రోజులు సమ్మె చేసి కొన్ని సాధించుకోవడం జరిగిందని అన్నారు. కార్మికులు సంఘటితంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎం రవి, వివి జవహర్లాల్, ఫెడరేషన్ నాయకులు డి శివ శంకర్, కే అంజిబాబు, సిహెచ్ శివపార్వతమ్మ, ఎం శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – మంగళగిరి రూరల్ : సమ్మె విరమణతో ఎర్రబాలెంలో పారిశుధ్య కార్మికులు గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం రవి మాట్లాడుతూ సమ్మెను జయప్రదం చేసినమున్సిపల్ కార్మికులకు అభినందనలు తెలిపారు. పోరాడకుండా ఏ హక్కులు సాధించుకోలేమని, సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు 16 రోజులపాటు దశలవారీగా వివిధ రూపాలలో ఆందోళన లు, నిరసనలునిర్వహించి మొండిగా ఉన్న ప్రభుత్వం మెడలు వంచి తమ డిమాండ్స్ సాధించుకోగలిగారని అన్నారు. కార్మిక శక్తి ముందు ఏ ప్రభుత్వం అయినా దిగిరాక తప్పదని రవి అన్నారు. 16 రోజులుగా జరిగిన సమ్మెలో వివిధ రూపాల లో జరిగిన నిరసన కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేసిన మున్సిపల్ కార్మికులకు , మద్దతు తెలిపిన వారికి సహకారం అందించిన వారికి రవి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాజధాని ప్రాంత మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి టి బాబు యూనియన్ నాయకులు ఓ రామారావు టి ఆదిలక్ష్మి కే కోటేశ్వరి ఎన్ దివ్య ఎం పార్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి – తాడేపల్లి రూరల్ : మున్సిపల్ పారిశుధ్య కార్మికుల కొన్ని డిమాండ్లు అంగీకరించిన తర్వాత తాత్కాలికంగా సమ్మె విరమింప చేసి, అనంతరం గురువారం ఉదయం ఎం టి ఎం సి పరిధిలోని విలీన గ్రామాల కార్మికులు తమ తమ విధులలోకి చేరారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ తాడేపల్లి రూరల్ గౌరవ అధ్యక్షులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి గురువారం మాట్లాడుతూ పోరాటాలు, ఉద్యమాల ద్వారానే పాలకపక్షం మెడల వంచి ఏదైనా సాధించవచ్చు అని అన్నారు. కార్మికుల పోరాట ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చిందన్నారు.

ప్రజాశక్తి – తుళ్లూరు : పెరుగుతున్న ధరలతో చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న రాజధాని పారిశుధ్య కార్మికులకు జీతాలు పెంచాలని రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం రవి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం రాజధాని ప్రాంతం తుళ్లూరులో మాట్లాడుతూ, రాజధాని గ్రామాల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను మున్సిపల్ కార్మికులుగా గుర్తించాలని, మున్సిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగానే రూ 21 వేలు జీతం ఇచ్చి,ఇతర అన్ని సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



పారిశుధ్య కార్మికులకు బియ్యం, కూరగాయలు పంపిణీ

ప్రజాశక్తి – మంగళగిరి రూరల్ : ఆత్మకూరు గ్రామంలో ముసలి పకీరయ్య అమ్మగారు ముసలి ప్రభావతి గారి 22వ వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని మున్సిపల్ వర్కర్స్ సమ్మె నేపథ్యంలో గ్రామంలోని పారిశుధ్య కార్మికులు జీవనానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో వారికి ఐదు కేజీల బియ్యం ఐదు రకాల కూరగాయలు వితరణ చేసినారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని కుటుంబ సభ్యులు రాజకీయ పార్టీ నాయకులు సంఘాల నాయకులు మొసలి జ్యోతిబాస్,వుద్దంటి దుర్గారావు,చిట్టేల సీతా రామాంజనేయులు, వి.సాంబయ్య, పి.ప్రసాదు, పి.దుర్గారావు, ఎం మల్లికార్జునరావు,లెనిన్ బాబు,కట్టా రవి,పి. కోటేశ్వరరావు, ఎం కొండలు,వై.హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.


అమరావతిలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులిస్తున్న ఎమ్మెల్యే దంపతులు


యడ్లపాడులో పోటీలు

ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాశక్తి - అమరావతి

ప్రజలు కష్టాలు లేకుండా సంతోషంగా ఉండటమే అసలైన సంక్రాంతి అని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. సంక్రాంతి సందర్భంగా అమరావతిలోని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో గురువారం సంబరాలు నిర్వహించగా ఎమ్మెల్యే శంకరరావు, వసంత కుమారి దంపతులు పాల్గొని ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆటపాటలు, భోగి మంటలు వేసి ప్రజల మధ్యలో పండుగ జరుపుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మొదటిసారి నియోజకవర్గంలో సంబరాలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది ఇంతకంటే ఘనంగా సంబరాలు నిర్వహిస్తామన్నారు. వసంతకుమారి మాట్లాడుతూ సంబరాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదలు తెలిపారు.

ముగ్గుల పోటీల్లో మొదటి బహుమతి కింద అమరావతికి చెందిన లత రూ.40 వేలు గెలుచుకున్నారు. రెండో బహుమతి కింద అమరావతికి చెందిన పూజిత రూ.25 వేలు గెలుచుకున్నారు. మూడో బహుమతి కింద లలిత రూ.15 వేలు గెలుచుకున్నారు. నాలుగో బహుమతి కింద అమరావతికి చెందిన కొండవీటి సత్యశ్రీ రూ.10 వేలు గెలుచుకున్నారు. ఐదో బహుమతి కింద అమరావతికి చెందిన రాజేశ్వరి రూ.5 వేలు గెలుచుకున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ నంబూరు వసంతకుమారి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఇద్దరు చిన్నారులకు ప్రోత్సాహకంగా రూ.2 వేలు చొప్పున అందజేశారు. సంబరాల్లో భాగంగా సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వినుకొండ గీతమ్స్, వెల్దుర్తి హారిక పాఠశాలల్లో సంబరాలు

ప్రజాశక్తి పెదకూరపాడు

ముగ్గుల పోటీలు సంస్కృతికి, సంప్రదాయానికి ప్రతీకలని ఎమ్మెల్యే శంకరరావు అన్నారు. సంక్రాంతి సందర్భంగా పెదకూరపాడు శ్రీ చైతన్య స్కూల్ ఆవరణలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే దంపతులు పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు. సంప్రదాయ బద్ధంగా నిర్వహించిన కోడి పందాలను వీక్షించారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. దుర్గాశ్రీ, సారిక, వాణి, శ్వేత, మహాలక్ష్మి విజేలతలుగా నిలిచారు.

నేడు అచ్చంపేటలో ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి - అచ్చంపేట

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో అచ్చంపేటలో శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహిస్తామని వైసిపి నాయకులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు అచ్చంపేటలోని జెడ్‌పి పాఠశాల ఆవరణలో ముగ్గుల పోటీలలో ప్రారంభించేందుకు సర్వసిద్ధం చేశారు. విజేతలకు మండల స్థాయిల నగదు బహుమతులు అందించనున్నట్టు వారు తెలిపారు. మొదటి బహుమతి కింద రూ.40 వేలు, రెండవ బహుమతి కింద రూ.25 వేలు, మూడో బహుమతి కింద రూ.15 వేలు, నాలుగో బహుమతి కింద రూ.10 వేలు, ఐదో బహుమతి కింద రూ.5 వేలు ఇవ్వబోతున్నట్టు తెలిపారు. పోటీలో పాల్గొనే మహిళలు ముగ్గులకు సంబంధించిన మెటీరియల్ స్వయంగా తెచ్చుకోవాలని సూచించారు.

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడులోని పోపూరి రామారావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. రన్నింగ్‌లో మిరియాల శ్రీరామ్, ఆరుమళ్ల నాగ మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. కుండకొట్టుడులో గొరిజవోలు సోని, కొల్లా పవన్ సాయికృష్ణ, మ్యూజికల్ చైర్స్‌లో నరవర్యా దేవేంద్రసింగ్, మిరియాల చరణ్ మొదటి రెండు స్థానాలు సాధించారు. కుండకొట్టుడు సీనియర్ విభాగంలో ముత్తవరపు భవాని, మందలపు అనూష బహుమతులు గెలుసుకున్నారు. విజేతలకు బహుమతులకు లెక్చరర్ల సంఘం జిల్లా నాయకులు కె.రత్నకుమారి, అందించారు. పోటీలను ఈమని మోహన్‌రెడ్డి, నూతలపాటి విజయలక్ష్మి, పోపూరి రూపాదేవి, నూతలపాటి కాళిదాసు, బత్తుల హరిష్ పర్యవేక్షించారు.

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని సిద్ధార్థ నగర్‌లో ఉన్న గీతమ్స్ హైస్కూల్ నందు గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. బాలికలకు తెలుగుదనం ఉట్టిపడేలా రంగురంగుల రంగవల్లికల పోటీలను నిర్వహించారు. విద్యార్థినులు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయ దుస్తులు ధరించి భోగి మంటలు చుట్టూ సంబరాలు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణమంతా పండగ వాతావరణాన్ని తలపించింది. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపల్ ఎం.కృష్ణవేణి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మండల కేంద్రమైన వెల్దుర్తిలోని హారిక ఈ-టెక్నో స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. భోగి మంటలు వేసి కోలాటాన్ని ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ హారిక మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలు కాపాడేలా ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలను తమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వినోదం పేరుతో లాటరీ టిక్కెట్ల విక్రయం : టిడిపి

ప్రజాశక్తి-సత్తెనపల్లి : లాటరీ టికెట్ల అమ్మకంపై నిషేధం విధించినా సంక్రాంతి పేరుతో వాటిని మంత్రి అంబటి రాంబాబు ఎలా ప్రోత్సహిస్తున్నారని టిడిపి లీగల్ సెల్, ఎస్సీ సెల్ నాయకులు ప్రశ్నించారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడారు. వినోదం పేరుతో వాలంటీర్లు, అధికార పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల టిక్కెట్లు అమ్మిస్తున్నారని విమర్శించారు. అనైతిక చర్యలకు పాల్పడుతున్న మంత్రి రాంబాబుకు కన్నా లక్ష్మీనారాయణను విమర్శించే హక్కు లేదని అన్నారు. సమావేశంలో బి.ఆదినారాయణ, బి.సంగీతరావు, ఎ.జయ రాం, షేక్ జానీ ఖాజావలి, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.



ఘనంగా వడ్డే ఓబన్న జయంతి

ప్రజాశక్తి - అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని రాజీవ్ నగర్ కాలనీ సెంటర్లో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న 217 జయంతిని గురువారం నిర్వహించారు. ఒడియా రాజుల యూత్ మండల అధ్యక్షులు ఎస్.రాంబాబు, కె.వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. పలువురు మాట్లాడుతూ చరిత్రను గుర్తు చేసుకున్నారు. కళింగ దేశం గజపతి రాజుల సైన్యంలో వడ్డెరలు వివిధ హోదాల్లో పనిచేస్తుండగా ఆంధ్రదేశపు రాజైన శ్రీకృష్ణదేవరాయలు కళింగ దేశం మీదికి దండయాత్ర చేసి కళింగ క్షేత్రులైన వడ్డెరలను ఖైదీలుగా తెచ్చారు. శారీరకంగా బలిష్టముగా ఉండడం వల్ల, మల్ల యుద్ధంలో ఆరితేరిన వారు కావడంతో రాతి పనిలో, కట్టడాల్లో నైపుణ్యాన్ని గమనించి ఆంధ్రదేశములోని దేవాలయాలు, డ్యాముల నిర్మాణానికి నియమించారు. వీరంతా పశ్చిమబంగా, ప్రాంతానికి చెందినవారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో వడ్డేలుగా కొనసాగుతున్నారు. గుంటూరు. పల్నాడు జిల్లాల్లో వడ్డెర అంటారు.. అని వివరించారు. కార్యక్రమంలో వడ్డెర సంఘ నాయకులు అనుప కళ, ఎస్.పెద్దశీను, ఎస్.శ్రీనివాసరావు, బి.కోటేశ్వరరావు, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్: స్వాతంత్ర్యం కోసం పోరాడిన వడ్డె ఓబన్న చిరస్మరణీయులని వడ్డెర సంక్షేమ సంఘం సత్తెనపల్లి పట్టణ అధ్యక్షులు వేముల వరప్రసాదరావు అన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వడ్డెర సంక్షేమ సంఘం నాయకులు టి.శ్రీనివాసరావు, న్యాయవాది శివరామకృష్ణ, పి.అంకమ్మరావు, సిహెచ్.శ్రీనివాసరావు, కె.శివశంకర్, డి.నాగయ్య పాల్గొన్నారు.

ఇబ్బంది పెట్టిన వారిపై రెండింతల చర్యలు : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట : టిడిపి కార్యకర్తల బాధలను చూస్తున్నామని, ఈసారి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ఇబ్బందులకు గురిచేసిన వారిపై రెండింతలు చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు అన్నారు. 27వ వార్డు కార్యకర్తల సమావేశం వార్డులోని జిమ్మిచెట్టు వద్ద గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ వైసిపి హయాంలో నియోజకవర్గంలో గాని, పట్టణంలో గాని అభివృద్ధి పనులే చేయలేదని, వాలంటీర్ వ్యవస్థను నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు. కాల్వల మీద చట్టే బ్లీచింగ్‌నూ అమ్ముకునే స్థాయికి వైసిపి నాయకులు దిగజారారని అన్నారు. జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజా రమేష్ మాట్లాడుతూ నిత్యావసరాల ధరలతో సామాన్యులు అల్లాడుతున్నారని, ఏ ఒక్క పండగకూ తోఫాలు ఇవ్వడం లేదని విమర్శించారు. ఈ ప్రభుత్వాన్ని సాగనంపకుంటే పేదలు బతకలేరని చెప్పారు. సమావేశంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సదాశివరావు, మాజీ కౌన్సిలర్ వెంకాయమ్మ, ఎం.శ్రీనివాసరావు, సుధా పాల్గొన్నారు.



24 వేలు దొంగ ఓట్లున్నాయి : ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు



ప్రజాశక్తి - వినుకొండ

నియోజకవర్గంలో 24 వేలు దొంగ ఓట్లు ఉన్నాయని, వాటిలో ఇప్పటికి సగం దొంగ ఓట్లు తీయించామని, ఇదంతా టిడిపి ఘన కార్యమేనని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైసిపి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు జీవీ ఆంజనేయులు 10 వేలు వైసిపి దొంగ ఓట్లు ఉన్నాయని చేసిన ఆరోపణలో వాస్తవం లేదన్నారు. టిడిపికి చెందిన 24 వేలు దొంగ ఓట్లు ఉంటే వాటిలో సగం తీయించడం జరిగిందని, మిగిలిన ఓట్ల తొలగింపుకు ఎన్నికల అధికారికి తానే స్వయంగా లేఖ రాశానని చెప్పారు. నూజెండ్ల మండలం గుర్రప్ప నాయుడుపాలెం, టి.అన్నవరం, ముతరాసువారి పాలెం, కమ్మవారిపాలెం గ్రామాల్లో నాటినుండి టిడిపి రిగ్గింగ్ చేసుకుంటుందని వాటిపై కూడా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదని విమర్శిస్తున్న జీవి ఆంజనేయులు టిడిపి ఐదేళ్ల పాలనలో మీరు వినుకొండకు ఏమి పరిశ్రమ తెచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. సమావేశంలో వైసిపి నాయకులు దేవరాజు, బాలిరెడ్డి పాల్గొన్నారు.

మిర్చిరైతులకు నేడు అవగాహన సదస్సు

ప్రజాశక్తి - యడ్లపాడు : మిర్చిలో సస్యరక్షణ చర్యలు, తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తపై రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తామని మండల వ్యవసాయ అధికారి సీహెచ్ సరిత తెలిపారు. స్థానిక రైతుభరోసా కేంద్రంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి పల్నాడు జిల్లా ఏరువాక కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వరప్రసాదరావు, సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ జి.రమేష్ హాజరవుతారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యేకు రెండుచోట్ల ఓట్లు : జీవీ ఆంజనేయులు



ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైసిపి 90 శాతం విఫలమైందని, ఆ పార్టీని ఓడించేందుకు ప్రజలు సిద్ధమయ్యారని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. పల్నాడు జిల్లాలో ఒక్క సీటు కూడా వైసిపి రాదని సవాలు చేశారు. ఇంటింటికి తాగునీరు ఇచ్చేందుకు టిడిపి ప్రభుత్వంలో విధులు తీసుకొస్తే అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని మూల పడేసిందన్నారు. హామీల అమలు కోసం పోరాడుతున్న అంగన్వా డీలపై ఎస్మా ప్రయోగం దుర్మార్గమన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనా యుడుకు నరసరావుపేట, వినకొండలో డబల్ ఎంట్రీ ఓట్లు ఉన్నాయని, వైసిపి సర్పంచులకు కూడా దొంగ ఓట్లు, డబల్ ఎంట్రీ ఓట్లు ఉన్నాయని, వినుకొండ నియోజకవర్గంలో 10-12 వేల వరకు ఉన్నాయని ఆరోపించారు. దొంగ ఓట్ల తొలగింపుకు టిడిపి ఫామ్-7 దరఖాస్తు చేస్తే తొలగించే ందుకు బిఎల్‌ఒలను ఒత్తిడి చేసి ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి ఎమ్మెల్యేలంతా దొంగ ఓట్లు చేర్చుకున్నారని, దీనిపై సాక్ష్యాధారాలతో ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసి న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. సమావేశంలో నాయకులు ఎల్.వెంకటరావు, పి.అయుబ్ ఖాన్, ఆర్.జగ్గారావు, ఎం.మురళీకృష్ణ యాదవ్, టి.బాలయ్య, దాశయ్య పాల్గొన్నారు.

లా సెక్రెటరీకి వినతి

ప్రజాశక్తి - వినుకొండ : వినుకొండకు అదనపు కోర్టు ఏర్పాటు కోసం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి, కార్యదర్శి కె.హనుమంతరావు ఆధ్వర్యంలో లా సెక్రటరీ జి.సత్య ప్రభాకర్‌రావుకు రాష్ట్ర సచివాలయంలో గురువారం విన్నవించారు. దీనితో పాటు అడిషనల్ కోర్టు ఏర్పాటుపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ఇచ్చిన లేఖనూ అందించారు.



అత్యుత్తమ వైద్యులుగా ఎదగాలి

సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి, పెదకాకాని రూరల్

అత్యుత్తమ దంత వైద్యులుగా ఎదగడం కోసం సిబార్ దంత వైద్య కళాశాల ఎంచుకోవడం అభినందనీయమని సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ లింగంమనేని కృష్ణ ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తక్కెళ్ళపాడు సిబార్ దంత వైద్య కళాశాలలో ఫ్రెషర్స్ డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ సి.రేవతి మాట్లాడుతూ విద్యార్థులందరూ సహృద్భావంతో,స్నేహంతో, ర్యాగింగ్ లేకుండా కష్టపడి చదివి కళాశాలకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రేవతి మిస్టర్ ప్రెషర్, మిస్ ఫ్రెషర్, లక్కీ ప్రెషర్‌గా గెలుపొందిన విద్యార్థులను అభినందించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం నూతన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకట రమణారెడ్డి, వైస్ డీన్ లు డాక్టర్ మన్నే ప్రకాష్, డాక్టర్ బొల్ల నరేష్, అధ్యాపకుల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



నిర్మల ఫార్మసీలో ముగిసిన క్రీడోత్సవాలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వివేకానంద జయంతిని పురస్కరించుకుని యువజనోత్సవాలలో భాగంగా నిర్మల ప్లే ఆఫ్-2024 క్రీడోత్సవాలు ఘనంగా ముగిశాయని ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి.పాముల రెడ్డి గురువారం తెలిపారు. ప్రతి సంవత్సరం మూడు రోజులపాటు విద్యార్థుల మానసిక ఉల్లాసం పెంపొందించేందుకు క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడోత్సవాలకు ముఖ్య అతిధులుగా డిఎస్‌పి డి వెంకటేశ్వరరావు, సిఐ వాసు హాజరయ్యారని కళాశాల కార్యదర్శి నిర్మల జ్యోతి తెలిపారు. క్రీడోత్సవాలలో భాగంగా రన్నింగ్, క్రికెట్ , పుస్తక అన్వేషణ, త్రో బాల , షటిల్, క్యారమ్స్, కోకో, క్విజ్, షాట్ పుట్ తదితర క్రీడలు నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో డిఎస్‌పి మాట్లాడుతూ మానసిక వొత్తిడి అధిగమించటానికి క్రీడలు ఎంతగా ఉపయోగపడతాయని తెలిపారు. విజేతలకు, ఓవరాల్ ఛాంప్ జట్టుకు ట్రోఫీని, బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాలప్రెసిడెంట్ సిస్టర్ శౌరీ, శ్రీ డాక్టర్ వినయ్ కుమార్, డాక్టర్ జోజి బాబు తదితరులు పాల్గొన్నారు.


టిడిపి కార్యాలయంలో సుబ్బయ్య చిత్రపటానికి నివాళిలర్పిస్తున్న ఆలపాటి

గడవర్తి సుబ్బయ్యకు కన్నీటి వీడ్కోలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మాజీ వ్యవసాయ కమిటీ ఛైర్మన్ గడపర్తి సుబ్బయ్య మరణం టిడిపికి తీరని లోటని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. స్థానిక గంగానమ్మపేట సుబ్బయ్య నివాసం వద్ద గురువారం నిర్వహించిన అంత్యక్రియల్లో ఆలపాటి పాల్గున్నారు. పార్టీ శ్రేణులు ఆయనకు కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుబ్బయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆలపాటి మాట్లాడుతూ అనేక పదవులను అలంకరించిన సుబ్బయ్య నిరాడంబరంగా ఉండేవారన్నారు. బుధవారం పార్టీ శ్రేణులతో జరిగిన పాదయాత్రలో పాల్గొని నేడు కనుమరుగవటం పార్టీకి తీరనిలోటని అన్నారు. కౌన్సిలర్‌గా, వ్యవ సాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గా తన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వర్తించారని గుర్తుచేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు కార్యక్రమంలో హరిప్రసాద్, సాంబిరెడ్డి, ఈదర వెంకట పూర్ణచంద్, ఆది శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

దాడులను మహిళలు ధైర్యంగా తిప్పికొట్టాలి : ఐద్వా

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ :మహిళల మీద జరుగుతున్న దాడులను ధైర్యంగా ఎదుర్కోవాలని ఐద్వా గుంటూర జిల్లా కార్యదర్శి ఎల్ అరుణ తెలిపారు. గురువారం ఆత్మకూరులో కోడూరు సుజాత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. కేంద్రంలోని బిజెపి అధికారానికి వచ్చిన నాటి నుండి దేశంలో మహిళల మీద విపరీతంగా దాడులు పెరిగిన నేపథ్యంలో దాడులను నివారించాల్సిన ప్రభుత్వాలు మానభంగాలు, మర్డర్లు లైంగిక వేధింపులకు గురి చేసే వాళ్ల పక్షాన నిలుస్తుందన్నారు. దీనికి ఉదాహరణ బిల్కిస్ బానో కేసులోని ముద్దాయిలను గుజరాత్ హైకోర్టు నిర్దోషులుగా విడుదల చేసిన నేపథ్యంలో మహిళా సంఘాలు, స్థానిక స్వచ్ఛంద సంఘాల పోరాట ఫలితంగా సుప్రీంకోర్టు దోషులను తిరిగి అరెస్టు చేయమని తీర్పు చెప్పిందన్నారు. లైంగిక వేధింపులకు గురిచేస్తున్న మంత్రులను, ఎమ్మెల్యేలను, బాబాలను సాధువులకు కొమ్ముకాస్తున్న అధికార పార్టీల మీద ధైర్యంగా పోరాటాలు నిర్వహిస్తూ విజయాలు సాధిస్తున్నామన్నారు. సాంస్కృతిక, క్రీడ, సేవారంగాల్లో కూడా మహిళలు ముందుండాలని కోరార.ు అనంతరం ఆత్మకూరు గ్రామంలోని మహిళా సంఘం నూతన కమిటీని 15 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కోడూరు సుజాత, మునగాల సంధ్య, ఉపాధ్యక్షులుగా కొండేటి ఏసుమని, సహాయ కార్యదర్శిగా గౌరబత్తుల లక్ష్మీ, కోశాధికారిగా కోట రాజ్యలక్ష్మీ లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు సింహాద్రి సుమ, ప్రజా సంఘాల నాయకులు ఉద్దంటి దుర్గారావు, గడ్డం అజయ్ కుమార్, బిట్ర రాంబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఐద్వా జిల్లాక్యాదర్శి ఎల్ అరుణ



మాణిక్యం ఠాగూర్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి మంగళగిరి

ఏఐసీసీ సెక్రెటరీ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాణిక్యం ఠాగూర్ గురువారం ఒంగోలు వెళ్తూ తెనాలి ఫ్లైఓవర్ వద్ద జాతీయ రహదారిపై కొద్దిసేపు ఆగారు. యువజన కాంగ్రెస్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాయి సుధీర్ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. గజమాల, పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తాయి సుధీర్ మాట్లాడుతూ, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని కట్టబెట్టారని ఏపీలో కూడా కాంగ్రెస్ కు పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రజలు కాంగ్రెస్ పాలనను కోరుకుంటున్నారని తెలిపారు. ఇందు కోసం తామంతా కష్టపడి పని చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు లక్కీ రాజు రామారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు గోపికృష్ణ, సాయి, మణి, దేవేందర్, పవన్, సురేష్, శశివర్ధన్,శివకృష్ణ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం ఆంధ్ర మండలస్థాయి పోటీలు

ప్రజాశక్తి - మేడికొండూరు

మండలంలోని పేరేచర్ల ఎస్ జి వి ఆర్ హైస్కూల్లో గురువారం ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి పోటీలు



జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు అయిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. మండల స్థాయి లో జరిగిన పోటీలలో అత్యంత ప్రతిభ క్రీడాకారులను నియోజకవర్గస్థాయి పోటీలకు పంపించినట్లు ఎంపీడీవో తెలిపారు.

మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం

ప్రజాపాదయాత్రలో ఆలపాటి

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి నియోజకవర్గంలో ఆలపాటి తలపెట్టిన ప్రజా పాదయాత్ర గురువారం నాటికి నాల్గవ రోజుకు చేరుకుంది. ప్రజలు సమస్యలు నేరుగా తెలుసుకోవడానికి ప్రజలు వద్దకే ఆలపాటి నినాదంతో చెపట్టిన ప్రజా పాదయాత్ర ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. జనసేన, టిడిపి ఉమ్మడిగా ప్రకటించిన మ్యానిఫెస్టోలో పొందుపరచిన అంశాలను జనసైనికు లతో కలసి వివరించారు. పాదయాత్రలో మీడియాతో మాట్లాడుతూ ప్రజా సంక్షేమంలో భాగంగా పాదయాత్ర చేస్తున్నట్లు తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. ప్రజలకు నమ్మకం కలిగేందుకు ప్రకటించిన హామీలపై బాండ్లు కూడా పంపిణీ చేసినట్లు తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజా యాత్ర చేస్తున్నట్లు తెలిపారు.

అసమానతలు లేని సమాజం విద్యతోనే సాధ్యం

ప్రజాశక్తి మంగళగిరి :విద్య మాత్రమే అసమానతలు లేని సమాజాన్ని నిర్మిస్తుందని ఏఎన్‌యు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జె మధుబాబు అన్నారు. గురువారం పట్టణంలోని నిర్మల జూనియర్ కళాశాల వార్షికోత్సవ సందర్భంగా కళాశాల ఆవరణలో నిర్మలా జూనియర్ కళాశాల డైరెక్టర్ వివి ప్రసాద్ అధ్యక్షతన సభ నిర్వహించారు. సభలో మధుబాబు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ విద్యార్థులు ఉన్నత భవిష్యత్తు కోసం పట్టుదలతో లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కెవిఎస్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో ఒక ప్రణాళికతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థాయిలకు చేరుకోవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా నిర్మల జూనియర్ కళాశాలలో వివిధ విభాగాల్లో, క్రీడల్లో, 2023 ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మంగళగిరి అధ్యక్షులు అందే రేవంత్, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి వి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ వివి జవహర్లాల్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి శ్రీనివాసరావు, శ్రీ విష్ణు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి మనోజ్ కుమార్, నిర్మల జూనియర్ కాలేజీ డైరెక్టర్ వి శ్రీకాంత్, వైస్ ప్రిన్సిపల్ టీ సౌజన్య, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న డాక్టర్ సాయి ప్రసాద్




ఆటల పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

రేవేంద్రపాడులో ఆడుదాం ఆంధ్ర

ప్రజాశక్తి దుగ్గిరాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీల్లో భాగంగా గురువారం మండలంలోని రేవేంద్రపాడు జిల్లా పరిషత్ హై స్కూల్లో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి ఆటల పోటీలు ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులతో పరిచయం చేసుకున్న అనంతరం టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రేవేంద్రపాడు సర్పంచ్ పలుకూరి మేరమ్మ మరియు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఇత్తడి రమేష్ షేక్ జానీ బాషా రాజేష్ వైఎస్ఆర్సిపి నాయకులు పలుకురి సామ్యూల్ ఎంపీడీవో డి వీరయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి దుగ్గిరాల


మెడికల్ క్యాంపు ను ప్రారంభిస్తున్న ఎం బలరాం

ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించటం అభినందనీయమని స్థానిక కాంటినెంట్ కాఫీ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ ఎం బలరాం అన్నారు. స్థానిక జంపాల వారి కళ్యాణ మండపంలో గురువారం గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ మరియు కాంటినెంటల్ కాఫీ ఫ్యాక్టరీ సౌజన్యంతో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు. తాడేపల్లి మణిపాల్ ఆసుపత్రికి చెందిన వైద్యులు 300 మందికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో స్థానిక డిగ్రీ కాలేజీ కరస్పాండెంట్ కొత్త సుబ్రహ్మణ్యం, ఇన్సాన్ గ్యాస్ ఏజెన్సీస్ అధినేతలు గద్దె శ్రీనివాస్, దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ టిడిపి వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు మండల పార్టీ అధ్యక్షులు కేశినేని శ్రీఅనిత తదితరులు పాల్గొన్నారు.



నెహ్రూ నికేతన్‌లో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి తెనాలి

సంస్కృతి సంప్రదాయాలకు పట్టుగొమ్మలుగా ఉన్న పండుగల విశేషాలు విద్యార్థులకు తెలియజేసే విధంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అన్నారు. స్థానిక బోస్ రోడ్డు లోని నెహ్రూ నికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా వరికోత, నూర్పిడి, రైతు ఇంట ధాన్యం దిగబడి, పశుపోషణ, రంగవల్లులు, గొబ్బెమ్మలు, హరిదాసు వేషధారణలతో విద్యార్థులు సందడి చేశారు. కోలాటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, జానపద నత్యాలు మరింత శోభనిచ్చాయి. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళి కాంత్ దాసరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గీతా కాంత్ పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలలో చైర్పర్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షణం తీరిక లేకుండా దైనందిన జీవితాలు గడుపుతున్న కంప్యూటర్ యుగంలో భావితరాలకు తెలుగు పండుగలు, వాటి విశిష్టత తెలుయజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులకు పండగలు గురించి తెలియచెప్పడానికి పాఠశాల యాజమాన్యం చేసిన ప్రయత్నాలను అభినందించారు. ఈ సందర్భంగా చిన్నారులకు భోగి పండ్లు పోశారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక సభ్యురాలు దాసరి రంగ లక్ష్మి, బి.జయసింహమూర్తి, ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు



మంత్రి సురేష్ తోకలసి అవార్డు అందుకుంటున్న మేయర్, కమిషనర్

జిఎంసికి జాతీయ స్థాయి అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థకు రెండు జాతీయ స్థాయి అవార్డులు దక్కాయి. వేగంగా అభివృద్ధి చెందుతున్న స్వచ్ఛ నగరాల్లో జాతీయ స్థాయిలో 2వ ర్యాంకు, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో 17వ ర్యాంక్ కైవసం చేసుకుంది. గురువారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన స్వచ్ఛ సర్వేక్షణ్-2023 అవార్డ్‌ల కార్యక్రమంలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్‌పూరీ చేతుల మీదుగా అవార్డ్‌లను నగర మేయర్ కావటి శివనాగ మనోమర్‌నాయుడు, కమిషనర్ కీర్తి చేకూరి అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జిఎంసికి గతంలో ఎన్నడూ లేని విధంగా జాతీయ స్థాయిలో అత్యుత్తమ 17వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు వచ్చిందన్నారు. అలాగే వేగంగా అభివద్ధి చెందుతున్న స్వచ్ఛ నగరాల్లో 5 స్టార్ రేటింగ్స్‌తో 2వ ర్యాంక్ వచ్చిందన్నారు. ప్రజారోగ్య కార్మికులు, అధికారులు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి సహకారంతోనే ఈ అవార్డులు సాధించడం జరిగిందన్నారు. గత ఏడాది జాతీయ స్థాయిలో 108 ర్యాంక్ సాధించామని పేర్కొన్నారు. నగరంలో పారిశుధ్య విభాగంలో ఎప్పటికప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసు కుంటున్నామని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణకు ప్రతి ఇంటికీ ఆర్.యఫ్.ఐ.డి. ట్యాగ్‌ల ఏర్పాటు, సచివాలయం వారీగా క్లస్టర్ల ఏర్పాటు చేశామన్నారు. హోం కంపోస్ట్, వ్యర్ధాల తడి పొడి విభజనపై ప్రజలకు అవగాహన, ప్రోత్సహక కార్యక్రమాలు ప్రత్యేకంగా చేపడుతున్నామని తెలిపారు. ఇంటింటికి తడి, పొడి, ప్రమాదకర వ్యర్ధాలు వేరుగా సేకరించ డానికి 3 రకాల డస్ట్ బిన్లను పంపిణీ చేశామని, త్వరలో ఇంటింటి చెత్త సేకరణకు 220 ఈ.ఆటోలు కూడా అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని ప్రజల సహకారంతో స్వచ్ఛ గుంటూరుగా మార్చుకుంటూ స్వచ్ఛ సర్వేక్షణ్ లో మరింత మెరుగైన ర్యాంక్ సాధనకు కృషి చేస్తామని తెలిపారు.

చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు

ప్రజాశక్తి-గుంటూరు : లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజిలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. కళాశాల చైర్మన్ వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక భావన, పట్టుదల వికసిస్తాయని చెప్పారు.నేడు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ తెలిపారు.

1వ తేదీ నుండి పాలసేకరణ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, కాకుమాను మండలాల్లో జగనన్న పాలవెల్లువ క్రింద పాల సేకరణకు సర్వే పూర్తి చేయడంతో పాటు, పాల సేకరణకు భవనాల ఎంపిక పూర్తి కావడంతో ఫిబ్రవరి 1 నుండి పాల సేకరణ పనులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులకు సూచించారు. గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో జగనన్న పాల వెల్లువ క్రింద పాలసేకరణపై అధికారులతో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 1వ తేది నుండి పాల సేకరణ పనులను ప్రారంభించాల్సి వుందన్నారు. పాల వెల్లువ క్రింద క్రొత్తగా విస్తరణ పనులు చేపట్టిన వట్టిచెరుకూరు, కాకుమానులలో కూడా పాల సేకరణకు ఏర్పాట్లు వేగవంతం చేయాలన్నారు. ఇందుకు సంబంధించి చేపట్టిన పనుల పురోగతి వివరాలను రోజు వారీగా నివేదించాలని అధికారులకు సూచించారు. సమావేశంలో జెడ్పీ సిఈఓ మోహన్ రావు, పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు , జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, డిపిఓ శ్రీదేవి పాల్గొన్నారు.



నియామక ఉత్తర్వులు అందుకున్న అభ్యర్థులతో కలెక్టర్

వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టుల ఉత్తర్వులు

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో నాల్గవ తరగతి కేటగిరి పోస్టుల క్రింద గుర్తించిన దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీలలో 13 మంది దివ్యాంగులకు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి నియామక ఉత్తర్వులు అందించారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి నాల్గవ తరగతి కేటగిరి పోస్టులకు సంబంధించి వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులలో భర్తీ చేసిన 13 మంది దివ్యాంగులకు నియామక ఉత్తర్వులను అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు పొందిన దివ్యాంగులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక డ్రైవ్ క్రింద బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీకి జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నియామక ఉత్తర్వులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ నియామక పత్రాల్లో సూచించిన మేరకు సంబంధిత కార్యాలయాల్లో విధులకు హాజరై చక్కగా విధి నిర్వహణ చేయాలని తెలుపుతూ , వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు , హిజ్రాలు మరియు వయోవద్దుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సువార్త పాల్గొన్నారు.



గుంటూరులో మెగా నమూనా చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ప్రజాప్రతినిధులు



నరసరావుపేటలో లబ్ధిదారులతో కలిసి మెగా చెక్కు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్

జగనన్న తోడు 8వ విడత నగదు పంపిణీ

గుంటూరు జిల్లాలో 46 వేలమందికి, పల్నాడు జిల్లాలో 16,229 మందికి లబ్ధి

ప్రజాశక్తి-గుంటూరు : జగనన్న తోడు పథకం 8వ విడత క్రింద జిల్లాలో 46,017 మంది చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు రుణాలు, వడ్డీ జమ క్రింద రూ.18,25,00,836లను లబ్దిదారుల ఖాతాలకు జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి సిఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న తోడు రుణ మంజూరు, వడ్డీ రాయితీని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆన్లైన్‌లో బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్యేలు మద్దాళి గిరిధర్, మహమ్మద్ ముస్తఫా, కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, కృష్ణ బలిజ, పూసల సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవాని మణికంఠ, విభిన్న ప్రతిభావంతుల, సీనియర్ సిటిజన్ సహాయ కార్పొరేషన్ చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్ పాల్గొన్నారు. అనంతరం నమూనా మెగా చెక్కును కలెక్టర్, ప్రజా ప్రతినిధులు లబ్దిదారులకు అందచేశారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం లోని ఎస్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి వర్చువల్ విధానములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ది దారులతో మాట్లాడుతూ ఎవరు ఏయే వ్యాపారాలు చేస్తున్నారు , ఎంత ఆదాయం గడిస్తున్నారు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎ.పి.యం, సి,సి లతో మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సమావేశాలలో 3 నెలలకొకసారి బంగారుతల్లి కార్యక్రమం ద్వారా పిల్లల్లో రక్త హీనత శాతం తగ్గించేలా చర్యలు చేపట్టాలని, తల్లి తండ్రులలో అవగాహన కల్పించాలన్నారు. అనంతరం వడ్డీ రాయితికి సంబంధించి రూ 54.72 లక్షల మరియు 8 విడత రుణాలకు సంబంధించి రూ 17.17 కోట్ల మెగా చెక్కులను లబ్ది దారులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలునాయక్ మరియు శ్రీనిధి డైరెక్టర్ అనూషాతో కలసి శ్రీనిధి రీ-పేమెంట్ పెటియం మిషన్లను సంబంధిత సిబ్బందికి అందచేసారు.

పలు విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



మలినేనిలో మాట్లాడుతున్న దగ్గుబాటి పురంధేశ్వరి

మలినేని ఇంజనీరింగ్ కళాశాలలో

ప్రజాశక్తి-గుంటూరు : మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కాలేజిలో గురువారం ముందస్తు సంక్రాంతి వేడుకలు, మహిళా వసతి భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, సెక్రెటరీ పి.నాగభూషణం, హెడ్ క్వార్టర్స్ శాఖాధిపతి శివ మకుటం, యాక్సిస్ బ్యాంకు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ సి.శ్రావణ్‌కుమార్, జెఎన్‌టియు కాకినాడ పరీక్ష విభాగాధిపతి డాక్టర్ ఎన్.రామకృష్ణయ్య, టి.రాజశేఖర్, మలినేని విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన భవన శిలాఫలకాన్ని పురంధేశ్వరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్లుగా సంక్రాంతి సంబరాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో భోగి మంటలు, హరిదాసు నృత్యాలు, కీర్తనలు, కోడి పందేలు, గంగిరెద్దుల విన్యాసాలు, వివిధ రాష్ట్రాల నృత్య గీతికలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.అప్పారావు, డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాస్, డీన్ జంపని కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు బహుమతులు అందచేస్తున్న మంత్రి రజని

హిందూ కాలేజీలో...

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక మార్కెట్ సెంటర్ లోని హిందూ కాలేజిలో గురువారం సంక్రాంతి సంబరాలు వైభవంగా నిర్వహించారు. బొమ్మల కొలువులు, గొబ్బెమ్మలు, రంగవల్లులు, సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల మానసిక చికిత్స శాఖాదిపతి డాక్టర్ నీలి ఉమాజ్యోతి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ పిఎం ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కెవిఎస్ దుర్గాప్రసాద్, కామర్స్ విభా గాధిపతి ఐ.శాంతి లత పాల్గొన్నారు.



చలమయ్య కళాశాలలో విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న రామకృష్ణప్రభు, తదితరులు

చలమయ్య కాలేజీలో...

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక సంగడిగుంటలోని చలమయ్య డిగ్రీ కాలేజిలో గురువారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను కళాశాల కార్యదర్శి కర్పూరపు రామకృష్ణ ప్రభు, అధ్యక్షులు పచ్చిపుసులు రాఘవరావు, ట్రెజరర్ జయప్రకాష్, బాపూజీ కమిటీ అధ్యక్షులు సాధు శివశంకర్ పాల్గొన్నారు. కళాశాల ప్రాంగణాన్ని చెరకు గడలు, గాలి పట్టాలతో అలంకరించారు.విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణతో పండుగ వాతావరణం నెలకొన్నది. విద్యార్థులకు గాలి పటాలు, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. అతిథులు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ.శ్రీధర్, అధ్యాపకులు శ్రీలక్ష్మి, రాజరాజేశ్వరి, ఇందిర, రఘు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమానికి బొమ్మిడాల ఫౌండేషన్ విరాళం

ప్రజాశక్తి-గుంటూరు :కార్మెల్ సేవా సదన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలోని నిడుబ్రోలు సంతోమి కరుణాలయ ఆశ్రమానికి బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఫౌండేషన్ ద్వారా రూ. రెండు లక్షలకు పైగా విలువ చేసే నిత్యావసరాలు, ఫ్యాన్లు, దుప్పట్లు అందించారు. గత 15 సంవత్సరాలకు పైగా విద్య , సాహిత్య, సేవా రంగాలలో తమదైన ముద్ర వేసుకున్న బొమ్మిడాల ఫౌండేసన్ మహోన్నత దాతృత్వానికి నిదర్శనమని కార్మెల్ సేవా సదన్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గోతాల స్వామి కృతజ్ఞతలు తెలియ జేశారు. కార్యక్రమం లో బొమ్మిడాల శ్రీకష్ణమూర్తి ఫౌండేషన్ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, అంకమ్మరావు, సంతోమీ కరుణాలయ, కార్మెల్ సేవాసదన్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సరుకులు, ఫ్యాన్లు అందచేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు